నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 10-1-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:124 పేజీలు:6 వెల: రూ.1/-

చురక

గోద్రాలో బిల్కిస్ బానో
ఘోర అత్యాచారం
రేపిస్టుల క్షమాబిక్ష
రాజకీయ అపచారం

సర్కారు తప్పు చర్య
చెల్లదంటూ తిరిగి శిక్ష
సుప్రీం కోర్టు గొప్ప తీర్పు
చేసే నేడు న్యాయ రక్ష

–వేల్పుల నారాయణ
9440433475

మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోవడంపై విజిలెన్స్ విచారణ

–మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

– సిట్టింగ్ జడ్జి విచారణ కోసం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ

హైదరాబాద్ జనవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోవడంపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మంగళవారం నాడు సచివాలయంలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. మేడిగడ్డ నుంచి హైదరాబాద్ వరకు ఉన్న పది నీటి పారుదల కార్యాలయాలల్లో విజిలెన్స్ అధికారులు విస్తృత తనిఖీలు చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం మేడిగడ్డ విషయంలో సీరియస్‌గా స్పందించిందన్నారు. మేడిగడ్డ, కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ఇచ్చామన్నారు. మేడిగడ్డలో జరిగిన పిల్లర్ల కుంగుబాటుపై సిట్టింగ్ న్యాయమూర్తితో జ్యూడిషియల్ విచారణ జరుపుతామన్నారు. మేడిగడ్డపై క్యాబినెట్ సమావేశంలో తీర్మానం చేశామని చెప్పారు. సిట్టింగ్ జడ్జి విచారణ కోసం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

హైదరాబాద్, జనవరి 9: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తూర్పు జయప్రకాశ్ రెడ్డి (జగ్గారెడ్డి) కలిశారు. ఇవాళ మధ్యాహ్నం జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో కలిశారు.

దాదాపు ఇరవై నిమిషాల పాటు వారు మాట్లాడుకున్నారు. రాష్ట్ర రాజకీయాలు, తాజా పరిస్థితులపై వారు చర్చించినట్లుగా తెలుస్తోంది.

కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన నాయకులకు ఎమ్మెల్సీలు ఇవ్వాల్సి ఉందని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అలాగే త్వరలో లోక్ సభ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఎమ్మెల్సీ, లోక్ సభ స్థానాలకు సంబంధించిన అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది.

సురేశ్ గోపి కూతురు పెళ్లికి హాజరుకానున్న ప్రధాని మోదీ

త్రిసూర్, జనవరి 9: మలయాళం నటుడు, రాజ్యసభ మాజీ ఎంపీ సురేశ్ గోపి(ఖబీతీవబష్ట ఉ నీజూతి) కూతురు భాగ్య పెళ్లి ఈ నెల 17వ తేదీన జరగనున్నది. ఆ వివాహానికి ప్రధాని నరేంద్ర మోదీ(ఖఓ ఓనీటతి) హాజరుకానున్నారు. గురువయూర్ ఆలయంలో ఆ పెళ్లి జరగనున్నది. ఆ రోజు ఉదయం 8 గంటలకు గుడిలో దైవ దర్శనం తర్వాత ప్రధాని మోదీ అక్కడే జరగనున్న వివాహ వేడుకలో పాల్గొంటారు. ఆ తర్వాత ఆయన మళ్లీ కొచ్చి చేరుకుంటారు. ఇప్పటికే ఆలయం వద్ద సెక్యూర్టీ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. హోంశాఖ మంత్రి అమిత్ షా కూడా ఆ రోజున పెళ్లికి వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అమిత్ షా రాకపై కన్ఫర్మేషన్ వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో సెక్యూర్టీ ఏర్పాట్లు జరగనున్నట్లు అధికారులు చెప్పారు. త్రిసూర్ నియోజకవర్గం నుంచి బీజేపీ ఎంపీగా నటుడు సురేశ్ గోపి ఈసారి బరిలోకి దిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. సురేశ్ గోపి కూతురు భాగ్య.. వ్యాపారవేత్త శ్రేయాస్ మోహన్‌ను గురువాయూర్ ఆలయంలో పెళ్లి చేసుకోనున్నది. జనవరి 20వ తేదీన తిరువనంతపురం గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో రిసెప్షన్ జరుగుతుంది.

జనవరి 31 లోగా మేడారం జాతర పనులు పూర్తి చేయాలి : మంత్రులు

హైదరాబాద్, జనవరి 9: మేడారం జాతర పనులన్నీ జనవరి 31 లోగా పూర్తి చేయాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. శ్రీ సమ్మక–సారలమ్మ మహా జాతర 2024 ఏర్పాట్లు, నిర్వహణ గురించి మంగళవారం ఎంసీహెచ్ ఆర్డీలో ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి అధికారుల సమావేశంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో కలిసి సమీక్షించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ సారి జాతర ఏర్పాట్లకు రాష్ట్ర ప్రభుత్వం 75 కోట్ల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు మంజూరు చేశామన్నారు. జాతరకు వచ్చే భక్తులు ప్రశాంతంగా అమ్మవార్ల దర్శనం చేసుకొని వెళ్లేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఉచిత బస్ సౌకర్యంతోమహిళా భక్తులు పెరిగే అవకాశం ఉందని, ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

దశల వారీగా సమస్యలు పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

చర్లపల్లి, జనవరి 9 : ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయనున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని జైజవాన్ కాలనీలో కాలనీ అధ్యక్షుడు తిరుమల్లయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యేను కాలనీవాసులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. జైజవాన్ కాలనీలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు నిధులు కేటాయించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావణి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు కాసం మహిపాల్‌రెడ్డి, కుమార్‌స్వామి, నాయకులు శేర్ మణెమ్మ, మహిళా అధ్యక్షురాలు శిరీషారెడ్డి, యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, పాల్గొన్నారు.

అర్జున అవార్డు అందుకున్న ఇషా సింగ్, షమీ

న్యూఢిల్లీ, జనవరి 9: : ఆసియా క్రీడల్లో పసిడి పతకంతో మెరిసిన తెలంగాణ షూటర్ ఇషా సింగ్(ఇబష్ణజీ్రాతినిణష్ణ), భారత సీనియర్ పేసర్ మహ్మద్ షమీ ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డు అందుకున్నారు. మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వీళ్లిద్దరూ ఈ అవార్డు స్వీకరించారు. భారత క్రీడా రంగంలో ఖేల్ రత్న అవార్డు తర్వాత రెండో అత్యుత్తన్నత అవార్డు అందుకున్న షమీ తన కల నిజమైందని అన్నాడు.

'నా కల నిజమైంది. జీవితంలో చాలామందికి ఈ అవార్డు గెలవడం సాధ్యం కాదు. ఈ అవార్డుకు నన్ను నామినేట్ చేసినందుకు చాలా సంతోషంగా ఉంది' అని షమీ తెలిపాడు. 2023కు గానూ 26 మంది అర్జున అవార్డు స్వీకరించారు. వీళ్లలో ఆసియా గేమ్స్‌లో పతకాలు కొల్లగొట్టిన అథ్లెట్స్ ఎక్కువ మంది ఉండడం గమనార్హం.

అర్జున అవార్డు అందుకున్నది వీళ్లే

ఆర్చరీ – అదితి గోపిచంద్ స్వామి, ఒజాస్ ప్రవీణ్ డియోటలే.

అథ్లెటిక్స్ – పరుల్ చౌదరీ, శ్రీశంకర్ మురళి.

బాక్సింగ్ – మహ్మద్ హుసామ్‌ముద్దీన్.

చెస్ – ఆర్ వైశాలి.

క్రికెట్ – మహ్మద్ షమీ.

ఈక్వెస్ట్రియన్ –అనుష్ అగర్వాల.

ఈక్వెస్ట్రియన్ డ్రెస్సేజ్– దివ్యకీర్తి సింగ్.

గోల్ఫ్ – దిక్షా దగర్.

హాకీ – కృష్ణన్ బహూదర్ పాఠక్, పుఖ్రంబం సుహిలా చాను.

కబడ్డీ – పవన్ కుమార్, రీతు నేగీ.

ఖో ఖో –నస్రీన్.

లాన్ బౌల్స్ – పింకీ

షూటింగ్ – ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్. ఈషా సింగ్

స్క్వాష్ – హరీందర్ పాల్ సింగ్ సాధు.

టేబుల్ టెన్నిస్– ఆహికా పంగల్.

రెజ్లింగ్ – సునీల్ కుమార్, అంతిమ్ పంగల్.

వుషూ – నవోరెమ్ రోషిబిన దేవి.

పారా ఆర్చరీ – శీతల్ దేవి.

అంధుల క్రికెట్ – ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి.

పారా కనోయింగ్ –ప్రచీ యాదవ్

సొంత గడ్డపై జరిగిన వన్డే వరల్డ్ కప్(ఖఆఎ చినీతీశ్రీట అబీజూ 2023)లో అద్భుతంగా రాణించినందుకు షమీ పేరును బీసీసీఐ సిఫారసు చేసింది. మోగా టోర్నీలోకి ఆలస్యంగా ఎంట్రీ ఇచ్చిన షమీ 7 మ్యాచుల్లో 24 వికెట్లు పడగొట్టాడు. తన సూపర్ బౌలింగ్‌తో టీమిండియాను ఫైనల్‌కు చేర్చాడు. అయితే.. టైటిల్ పోరులో షమీ రెండు వికెట్లతో విజృంభించినా ట్రావిస్ హెడ్(137) సూపర్ సెంచరీతో ఆస్ట్రేలియాను గెలిపించాడు.

ప్రజా భవన్‌లో ఎవరైనా రోజు ఉదయం 8:30 నుంచి 9:30 వరకు కలవొచ్చు

– విడుతల వారీగా రైతుబంధు నిధులు విడుదల

హైదరాబాద్, జనవరి 9: . ప్రజా భవన్‌లో ఎవరైనా రోజు ఉదయం 8:30 నుంచి 9:30 వరకు కలవొచ్చని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... పదేళు పాలించిన బీఆర్ఎన్ ఏమీ చేయలేదని విమర్శించారు. ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాల ఆయకట్టు ఇస్తామని అన్నారు ఇచ్చారా? అని ప్రశ్నించారు. డబుల్ బెడ్ రూమ్‌లు అన్నారు హామీ గత ప్రభుత్వం ఏమి చేసిందని నిలదీశారు. తాము సంపదని సృష్టిస్తామన్నారు. రైతుబంధుకి రోజు వారిగా నిధులు విడుదల చేస్తామన్నారు. ఒక ఎకరం వరకు రైతు బంధు అకౌంట్స్‌లో జమ అయ్యిందని.. 2 ఎకరాల వారికి రైతు బంధు పడుతోందని తెలిపారు. విడుతల వారీగా నిధులు విడుదల చేసి రైతు బంధు ఇస్తామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ వాళ్ళు హామీలు చేయకపోతే బాగుండు అని బీఆర్ఎస్ నేతలు కోరుకుంటున్నారని భట్టి విక్రమార్క వ్యాఖ్యలు చేశారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా డ్రామాలెందుకు : బండి సంజయ్

రాజన్న సిరిసిల్ల, జనవరి 9: (నేటినిజం ప్రతినిధి): అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారంటీలనుఅమలు చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ, కంప్యూటరీకరణ, క్షేత్రస్థాయి పరిశీలన పేరుతో కాలయాపన చేస్తోందని ఎంపీ బండి సంజయ్ కుమార్ విమర్శించారు. షెడ్యూల్ ప్రకారం చూస్తే వచ్చే మార్చి, ఏప్రిల్ లో పార్లమెంట్ ఎన్నికలు జరగబోతున్నాయి. అంతకంటే ముందే ఫిబ్రవరిలోనే ఎన్నికల కోడ్ వచ్చే అవకాశముంది.

ఈ విషయం తెలిసి కూడా దరఖాస్తుల కంప్యూటరీకరణ, క్షేత్రస్థాయి పరిశీలన పేరుతో ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా కాలయాపన చేయడమంటే డ్రామాలాడటమేనని పేర్కొన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని వెంకటంపల్లి గ్రామానికి వచ్చిన బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఆరు గ్యారంటీల పేరుతో కాలయాపన చేస్తూ డ్రామాలు చేస్తే ప్రజలు హర్షించరనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.

ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నారా.. మీకోసమే పోలీసుల హెచ్చరిక!

హైదరాబాద్, జనవరి 9: మీరు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నారా అభయ హస్తంలో ఆరు గ్యారంటీల కోసం ఎదురుచూస్తున్నారా అయితే ఈ గ్యారంటీలకు ఎంపికయ్యారని మీకు రేపో.. ఎల్లుండో కాల్ రావచ్చు! మీకు ఇందిరమ్మ ఇల్లు వచ్చిందని చెప్పొచ్చు! రేషన్ కార్డు మంజూరయ్యిందని అనొచ్చు! 500కే గ్యాస్ కనెక్షన్ సాంక్షన్ అయ్యిందని కూడా చెప్పొచ్చు!! కానీ గుడ్డిగా నమ్మేయకండి! ప్రాసెస్ మొత్తం అయిపోయింది.. మీ మొబైల్ నంబర్‌కు వచ్చిన ఒక్క ఓటీపీ చెబితే చాలు.. ఈ ఆరు గ్యారంటీలు అమలు అయిపోతాయని చెబితే నమ్మి మోసపోకండి.! ప్రజాపాలన అప్లికేషన్స్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం ఇప్పుడు తెలంగాణ ప్రజలను ప్రమాదంలో పడేసింది. ప్రభుత్వ కార్యాలయాల్లో జాగ్రత్తగా కంప్యూటరీకరించాల్సిన దరఖాస్తులను ఓ ప్రైవేటు ఏజెన్సీకి అప్పజెప్పడంతో చాలావరకు డేటా బయటకు లీకయ్యిందన్న వార్తలు నిన్నటి నుంచి వైరల్‌గా మారాయి. ఈ క్రమంలోనే ప్రజా పాలన లబ్ధిదారులకు సైబర్ పోలీసులు కీలక హెచ్చరిక చేశారు.

ఆరు గ్యారంటీల పేరుతో సైబర్ మోసాలు జరిగే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరించారు. గుర్తు తెలియని వ్యక్తులు కాల్ చేసి ఓటీపీ అడిగితే చెప్పవద్దన్నారు. ఆరు గ్యారంటీలకు ఎంపికయ్యామని సంతోషంలో ఓటీపీ చెప్పి బ్యాంకు ఖాతాలు ఖాళీ చేసుకోవద్దని సూచించారు. ఫేక్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇలాంటి కాల్స్ ఎవరికైనా వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.

పదో వైబ్రంట్ గుజరాత్ గ్లోబల్ సమిట్ 2024 సందర్భంలో

మొజాంబిక్ గణతంత్రం యొక్క అధ్యక్షునితో సమావేశమైన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 9: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మొజాంబిక్ గణతంత్రం యొక్క అధ్యక్షుడు శ్రీ ఫిలిప్ జైసింటో న్యూసీ తో గాంధీనగర్ లో 2024 జనవరి 9 వ తేదీ న సమావేశమయ్యారు.

మొజాంబిక్ యొక్క అభివృద్ధి ప్రాధాన్యాల కు అండ గా నిలచేందుకు బలమైన నిబద్ధత ను ప్రధాన మంత్రి శ్రీ నరంద్ర మోదీ ఈ సందర్భం లో వ్యక్తం చేశారు.

రక్షణ, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం, శక్తి, ఆరోగ్యం, వ్యాపారం, ఇంకా పెట్టుబడి, వ్యవసాయం, జల సురక్ష , గనుల త్రవ్వకం, సామర్థ్యాల పెంపుదల మరియు సముద్ర సంబంధి సహకారం వంటి రంగాలు సహా ద్వైపాక్షిక సంబంధాల ను వృద్ధి పరచుకొనే పద్ధతుల పై నేత లు ఇద్దరు సార్థక చర్చల ను జరిపారు.

వ్యాపారాన్ని, సంస్కృతి ని, ఉభయ దేశాల ప్రజల మధ్య పరస్పర సంబంధాల ను ప్రోత్సహించడం కోసం వాయు సంధానాన్ని వృద్ధి పరచుకొనే విషయం లో ఇరు దేశాలు కృషి చేయవచ్చంటూ ప్రధాన మంత్రి సూచన ను చేశారు.

జి–20 లో ఆఫ్రికన్ యూనియన్ (ఎయు) ను చేర్చుకొన్నందుకు గాను ప్రధాన మంత్రి కి అధ్యక్షుడు శ్రీ న్యూసీ ధన్యవాదాల ను వ్యక్తం చేరు. ఐక్య రాజ్య సమితి సహే బహుళ పక్ష వేదికల లో సహకారాని కి సంబంధించిన అంశాల ను గురించి నేత లు చర్చించారు.

వాయస్ ఆఫ్ ద గ్లోబల్ సౌథ్ సమిట్ 2023 వ సంవత్సరం జనవరి లోను మరియు నవంబరు లోను జరగగా ఆ కార్యక్రమాల లో అధ్యక్షుడు శ్రీ న్యూసీ పాలుపంచుకోవడాన్ని ప్రధాన మంత్రి ప్రశంసించారు.

వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల లో మరియు సామర్థ్య పెంపుదల సంబంధి కార్యక్రమాల లో, అలాగే సముద్ర సంబంధి భద్రత రంగం లో భారతదేశం అందిస్తున్నటువంటి సమర్థన కు గాను అధ్యక్షుడు శ్రీ న్యూసీ ధన్యవాదాల ను తెలిపారు.

సంప్రదింపుల ను కొనసాగించాలని మరియు రెండు దేశాల మధ్య ఉన్నత స్థాయి రాజకీయ సంపర్కాన్ని ముందుకు తీసుకుపోతుండాలనే అంశాల పై ఇరువురు నేత లు అంగీకారాన్ని తెలియ జేశారు.

నేటి కందం– నేటికి అందం

వడిగా తాష్కెంటు యొడం
బడికను కుదిరించుకున్న పావన దినమున్
బడలిక నొల్లని గతిలో
నడినెత్తిన బెట్టుకొనుచు నతు లర్పింతున్

(10–1–1966భారత–పాక్ ల మధ్య తాష్కెంటు ఒప్పందం జరిగిన రోజు)

–రాధశ్రీ
సెల్:9494481210

మహిళా ప్రయాణికులకు ఆర్టీసి హెచ్చరిక

–ఉచిత ప్రయాణానికి మహిళల ఒరిజినల్ గుర్తింపు కార్డు తప్పనిసరి
–స్మార్ట్ ఫోన్లలో, ఫొటో కాపీలు, కలర్ జిరాక్స్ లు చెల్లవు
–ఒరిజినల్ గుర్తింపు కార్డు లేకుంటే కచ్చితంగా డబ్బు చెల్లించి టికెట్ తీసుకోవాలి
–మహాలక్ష్మి పథకం తెలంగాణ ప్రాంత మహిళలకే వర్తిస్తుంది.
– ఇతర రాష్ట్రాల మహిళలు చార్జ్ చెల్లించి విధిగా టికెట్ తీసుకోవాలి
–'ఎలాగూ ఉచితమే కదా, జీరో టికెట్ "తీసుకోకుంటే 500 ఫెనలితి కట్టాల్సిందే
– మహిళలు సహకరించాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 9: సంక్రాంతి రద్దీ దృష్ట్యా ఉచిత ప్రయాణానికి మహిళా ప్రయాణికులకు ముందస్తు బస్సు ప్రయాణ సౌకర్యం వినియోగించుకోవాలంటే ఒరిజినల్ గుర్తింపు కార్డు తప్పనిసరి, గుర్తింపు కార్డులో ప్రయాణికురాలి ఫొటో, అడ్రస్ స్పష్టంగా కనిపించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసే ఏ ఒరిజినల్ గుర్తింపు కార్డైన ఈ స్కీంకు వర్తిస్తుంది. పాన్ కార్డులో అడ్రస్ లేనందునా అది ఉచిత ప్రయాణానికి చెల్లుబాటు కాదు.ఒరిజినల్ గుర్తింపు కార్డులు చూపించాలని పదే పదే చెబుతున్నా.. ఇప్పటికి కొంత మంది స్మార్ట్ ఫోన్లలో, ఫొటో కాపీలు, కలర్ జిరాక్స్ లు చూపిస్తున్నారని ఆర్టీసీ యాజమాన్యం దృష్టికి వచ్చింది. దీనివల్ల సిబ్బంది ఇబ్బందులకు గురవడంతో పాటు ప్రయాణ సమయం కూడా పెరుగుతోంది. ఫలితంగా ఇతర ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. మహిళా ప్రయాణికులందరూ!. ఒరిజనల్ గుర్తింపు కార్డును చూపించి జీరో టికెట్ ను తీసుకోవాలని కోరుతున్నాం. ఒరిజినల్ గుర్తింపు కార్డు లేకుంటే కచ్చితంగా డబ్బు చెల్లించి టికెట్ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. మహాలక్ష్మి పథకం తెలంగాణ ప్రాంత మహిళలకే వర్తిస్తుంది. ఇతర రాష్ట్రాల మహిళలు చార్జ్ చెల్లించి విధిగా టికెట్ తీసుకుని సహకరించాలి.'ఎలాగూ ఉచితమే కదా, జీరో టికెట్ ఎందుకు తీసుకోవడం"అని కొందరు సిబ్బందితో వాదనకు దిగుతున్నారు. ఇది సరికాదు, జీరో టికెట్ల జారీ ఆధారంగానే ఆ డబ్బును టీఎస్ ఆర్టీసీకి ప్రభుత్వం రీయింబర్స్ చేస్తుంది. జీరో టికెట్ లేకుండా ప్రయాణిస్తే.. సంస్థకు నష్టం చేసిన వాళ్లవుతారు. కావున ప్రతి మహిళా కూడా జీరో టికెట్ను తీసుకోవాలి. ఒక వేళ టికెట్ తీసుకోకుండా ప్రయాణిస్తే.. అది చెకింగ్ లోగుర్తిస్తే సిబ్బంది ఉద్యోగం ప్రమాదంలో పడుతుంది. అలాగే సదరు వ్యక్తికి రూ.500 జరిమానా విధించే అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ టికెట్ తీసుకుని ఆర్టీసీకి సహకరించాలి అని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు.

మానవజాతి అంతరించే దిశగా పయనిస్తోందా?!

ప్రపంచ ప్రాణికోటిలో 99.9 శాతం జీవజాతులు భూగ్రహం నుంచి అంతరించిపోతాయని, అదే క్రమంలో చార్లెస్ డార్విన్ వివరణ ప్రకారం మానవ జాతి లేదా హోమో సేపియన్స్ కూడా ఏదో ఒక రోజు అంతరించ వచ్చని పేర్కొన్నారు. ప్రపంచ మానవ జనాభా కూడా రానున్న కాలంలో గరిష్ట స్థాయికి చేరిన తర్వాత స్థిరీకరించబడుతుందని వివరిస్తున్నారు. ఐరాస అంచనాల ప్రకారం 2086 నాటికి భూగ్రహంపై గరిష్టంగా ప్రపంచ జనాభా 10.4 బిలియన్లకు (1040 కోట్లు) చేరిన పిదప స్థిరత్వ దశకు చేరవచ్చని శాస్త్రజ్ఞులు పేర్కొంటున్నారు.

ఇప్పటికే వాతావరణ మార్పులు, పోషకాహార లోపాలతో ఆఫ్రికన్ల ఎత్తు క్రమంగా తగ్గతోందని, ఇదే పరిశీలన ఇతర దేశాలు, ప్రాంతాల్లో కూడా గమనించబడినట్లు పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. మారుతున్న వాతావరణ పరిస్థితులు, మానవ జీవనశైలి ఆధారంగా తమ జన్యువుల్లో కూడా తగిన మార్పులు జరిగి మానవ పరిణామానికి దారి తీస్తున్నట్లు, మరో నూతన జాతి (స్పీసీస్) ఉద్భవిస్తుందని కూడా వివరించారు.

క్షీరదాలు లేదా మమ్మేల్స్ తమ శరీరానికి అవసరమైన సి-విటమిన్‌ను తామే తయారు చేసుకుంటాయని, మానవ జాతి మాత్రం విటమిన్-సిని తమ శరీరంలో తయారు చేసుకోలేకపోతున్నాయని, అందువల్లనే అవసర సి-విటమిన్‌ను ఆహారం రూపంలో శరీరానికి అందిస్తున్నారని పేర్కొన్నారు. కాలక్రమంలో వస్తున్న జన్యు మార్పుల మూలంగా ఒకప్పుడు ఆది మానవుడి శరీరం తయారు చేసుకున్న సి- విటమిన్‌ను నేటి ఆధునిక మానవుడు తయారు చేసుకోవడం లేదని తెలుస్తున్నది.

పాల ఉత్పత్తుల్లో లభించే లాక్టోజ్ షుగర్‌ను జీర్ణం చేయడానికి అవసరమైన లాక్టేజ్ ఎంజైమ్ క్రియాశీలత ఆది మానవుడి వయసు పెరిగిన కొద్దీ తగ్గినట్లు తెలుస్తున్నది. గత వేల ఏండ్లుగా మానవజాతి పాలు, పెరుగు, వెన్న, నెయ్యి లాంటి ఉత్పత్తులను విరివిగా వినియోగించడంతో కాలక్రమంలో లాక్టేజ్ ఎంజైమ్‌ను శరీరం తయారు చేసుకునే విధంగా జన్యు మార్పులు జరిగినట్లు గమనించారు.

ఇటీవల బిబిసి ప్రవేశపెట్టిన నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా సిజేరియన్ శిశుజననాలు 3 శాతం మాత్రమే ఉండేవని, నేటి మహిళల శరీరంలో జరుగుతున్న జన్యు మార్పులతో పెల్విస్ లేదా పొత్తి కడుపు ఇరుకవుతూ లేదా సన్నబడుతూ సహజ ప్రసవాల రేటు తగ్గుతూ 3.6 శాతానికి సిజేరియన్ ప్రసవాలు పెరిగిన్నట్లు తేలింది. ఇదే జన్యు మార్పులు కొనసాగితే రాబోయే కాలంలో సహజ ప్రసవాలు తగ్గి సిజేరియన్ ప్రసవాలు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు.

నేటి ఆధునిక మానవుడు వాడుతున్న ప్రమాదకర రసాయనాలు, విచక్షణారహిత ఔషధాల వినియోగం, విరివిగా శిలాజ ఇంధనాల వినియోగం, పర్యావరణ కాలుష్యం, నూతన ఆహారపు అలవాట్లు, ఎరువులు/క్రిమిసంహారక మందులతో పండించు పంటలను వాడడం లాంటి నవ్య జీవన విధానంతో క్రమంగా జన్యు మార్పులు జరుగుతూ మానవ పరిణామానికి దారి తీయవచ్చంటూ కూడా హెచ్చరించడం జరుగుతోంది.

లక్షల ఏండ్లుగా మానవ జాతి పరిణామ క్రమం ద్వారా వస్తున్న మార్పులతో ఈ దశకు చేరిన మనిషి రానున్న బిలియన్ ఏండ్లలో అంతరించే దారుల్లో పయనిస్తున్నట్లు జన్యు శాస్త్రజ్ఞులు వివరిస్తున్నారు. బిలియన్ ఏండ్ల తర్వాత సూర్య ప్రభావం విస్తరించి అధిక ఉష్ణాన్ని విడుదల చేస్తూ భూమిపై మానవజాతితో పాటు సకల జీవరాశులను దహిస్తూ జీవమే కనుపించని గ్రహంగా భూమి మారవచ్చని పేర్కొనడం గమనార్హం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

'ప్రస్తుతం రైతులు తమకు అండ లభిస్తుంది అనే భావనతో ఉన్నారు' అని ప్రధాన మంత్రి కి చెప్పిన పంజాబ్ రైతు

న్యూఢిల్లీ, జనవరి 9: వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర యొక్క లబ్ధిదారుల తో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యం ద్వారా ఈ రోజు న భేటీ అయ్యారు. ఈ కార్యక్రమం లో దేశ వ్యాప్తం గా వేల కొద్దీ 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర' లబ్ధిదారులు, ఇంకా కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, విధాన సభ ల సభ్యులు మరియు స్థానిక ప్రతినిధులు పాలుపంచుకొన్నారు.

వ్యవసాయ రంగం లో సాధ్యమైనటువంటి అత్యుత్తమమైన లాభాన్ని అందుకోవడం కోసం రైతులు చిన్న చిన్న సమూహాలు గా సంఘటితం కావడం అనేది వికసిత్ భారత్ యొక్క ప్రస్థానం లో చేకూరిన అతిపెద్ద ప్రయోజనం అని పంజాబ్ లోని గురుదాస్‌పుర్ కు చెందిన శ్రీ గురువీందర్ సింహ్ బాజ్‌వా ప్రధాన మంత్రి దృష్టి కి తీసుకు వచ్చారు. తాను సభ్యుడు గా ఉంటున్న రైతుల సమూహం విషతుల్య పదార్థాల కు తావు ఇవ్వనటువంటి వ్యవసాయ పద్ధతుల ఆవిష్కారం కోసం పాటుపడుతున్నట్లు, ఈ క్రమం లో యంత్ర సామగ్రి కై సబ్సిడీ ని తాను అందుకొన్నట్లు ప్రధాన మంత్రి కి ఆయన వివరించారు

. ఇది చిన్న రైతుల కు 'పరాలీ' (పంట అవశేషం) నిర్వహణ లో సహాయకారి గా నిలచింది అని, అంతేకాకుండా నేల యొక్క స్వస్థత కు కూడాను తోడ్పడింది అని ఆ రైతు అన్నారు. ప్రభుత్వం నుండి అందుతున్న సహాయం కారణం గా గురుదాస్‌పుర్ లో 'పరాలీ' ని మండించే ఘటన లు గణనీయం గా తగ్గాయి అని శ్రీ బాజ్‌వా వెల్లడించారు. ఆ ప్రాంతం లో ఎఫ్‌పిఒ సంబంధి కార్యకలాపాలు కూడా పురోగతి లో ఉన్నాయని ఆయన అన్నారు. కస్టమ్ హైరింగ్ స్కీము అనేది చుట్టుప్రక్కల 50 కిలో మీటర్ ల పరిధి లో చిన్న రైతుల కు అండ గా నిలుస్తోంది అని ఆయన చెప్పారు.

"ప్రస్తుతం సరి అయినటువంటి సమర్థన లభిస్తున్నదన్న భావన రైతు కు కలుగుతున్నది" అని శ్రీ బాజ్‌వా అన్నారు. "మోదీ హై తో ముమ్ కిన్ హై" ("మోదీ ఉన్నారంటే సాధ్యమే సుమా") అనే అభిప్రాయం లో అపేక్ష లు అధికం గా ఉన్నాయి అని ప్రధాన మంత్రి తో ఆ రైతు అన్నారు. దీని కి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జవాబిస్తూ, రైతులు తన విన్నపాల ను వింటూ ఉన్న కారణం గానే ఇది సాధ్యపడింది అని పేర్కొన్నారు. దీర్ఘకాలం మనుగడ లో ఉండగల వ్యవసాయం గురించి తాను విజ్ఞప్తి చేస్తూనే ఉంటానంటూ ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు.

"మన గురువులు ఇచ్చిన సలహాల కు అనుగుణం గా మనం సాగు చేయాలి, ధరణి మాత ను కాపాడాలి. వ్యవసాయ రంగం లో గురు నానక్ దేవ్ జీ యొక్క ప్రబోధాల కు మించింది మరేదీ లేదు" అని ప్రధాన మంత్రి అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర విషయమై ప్రధాన మంత్రి మాట్లాడుతూ, "లబ్ధిదారుల లో చివరి వ్యక్తి చెంతకు చేరుకోకుండా 'మోదీ కీ గ్యారంటీ కీ గాడీ' ('మోదీ యొక్క హామీ ని మోసుకువచ్చే బండి') ఆగబోదు అని ప్రధాన మంత్రి అన్నారు.

ఆదాయాన్ని ఏడింతలకు పైగా వృద్ధి చెందింపచేసుకొన్నందుకు మిజో సేంద్రియ రైతును ప్రశంసించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 9: వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర యొక్క లబ్ధిదారుల తో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యం ద్వారా ఈ రోజు న భేటీ అయ్యారు. ఈ కార్యక్రమం లో దేశ వ్యాప్తం గా వేల కొద్దీ 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర' లబ్ధిదారులు, ఇంకా కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, విధాన సభ ల సభ్యులు మరియు స్థానిక ప్రతినిధులు పాలుపంచుకొన్నారు.

సేంద్రియ వ్యవసాయాన్ని 2017వ సంవత్సరం నుండి అవలంబిస్తూ వస్తున్న మిజోరమ్ లోని ఐజ్వాల్ ప్రాంతాని కి చెందిన శ్రీ శుయాయ రల్‌తే తనకు ఎదురైన అనుభవాలను ప్రధాన మంత్రి సమక్షం లో వివరించారు. అల్లం పంట ను, మిజో మిరప కాయల సాగు ను, ఇంకా ఇతర కూరగాయల ను పండిస్తున్న తాను తన ఫలనాయాన్ని న్యూ ఢిల్లీ వంటి దూర ప్రాంతాల కంపెనీల కు విక్రయించ గలుగుతున్నట్లు, తద్వారా తన ఆదాయం 20,000 రూపాయలు మొదలుకొని 1,50,000 రూపాయల కు చేరుకొన్నట్లు శ్రీ రల్ తే తెలిపారు.

మీరు పండిస్తున్న పంటల ను బజారు లో అమ్ముకోగలుగుతున్నారా? అంటూ శ్రీ రల్‌తే ను ప్రధాన మంత్రి అడుగగా, ఈశాన్య ప్రాంతం లో మిశన్ ఆర్గానిక్ వేల్యూ చైన్ డెవలప్‌మెంట్ లో భాగం గా ఒక బజారు ను ఏర్పాటు చేయడం జరిగింది అని, అక్కడ రైతులు వారి పంటల ను ఏ ఇబ్బంది ఎదుర వకుండా అమ్ముకోగలుగుతున్నారు అంటూ శ్రీ రల్ తే సమాధానం ఇచ్చారు.

దేశం లో చాలా మంది రైతులు సేంద్రియ వ్యవసాయం దిశ లో ముందుకు సాగుతూ ఉండడం పట్ల ప్రధాన మంత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు. శ్రీ రల్‌తే వంటి రైతులు ఈశాన్య ప్రాంతం లోని మారుమూల ప్రదేశాల కు చెందిన వారు అయినప్పటికీ మార్గదర్శకులు గా నిలుస్తున్నారు అని ప్రధాన మంత్రి అన్నారు. సేంద్రియ వ్యవసాయం ఇటు ప్రజల ఆరోగ్యాని కి అటు భూమి యొక్క సుస్థిత కు కీలకం గా ఉందని శ్రీ నరేంద్ర మోదీ నొక్కి పలికారు. గడచిన 9 సంవత్సరాల లో రసాయనాల ను వినియోగించకుండా పండించిన పంటల కు బజారు ఇంతలంతలైన ఫలితం గా రైతుల ఆదాయం లో ఏడింతల కు పైగా వృద్ధి తో పాటుగా వినియోగదారుల కు మెరుగైన ఆరోగ్యం కూడా ప్రాప్తిస్తోంది అని ఆయన అన్నారు. సేంద్రియ వ్యవసాయాన్ని అనుసరిస్తున్న రైతుల కు ప్రధాన మంత్రి ధన్యవాదాల ను తెలియ జేశారు. సంశయం లో పడి ఎటూ తేల్చుకోకుండా ఉన్న రైతులు కూడా ఈ విధమైన సేంద్రియ వ్యవసాయం బాట లో సాగాలి అంటూ ఆయన విజ్ఞప్తి చేశారు.

పద్మశాలి సంఘం నేత రామ శ్రీనివాస్ కన్నుమూత

-నివాళులర్పించిన కెటిఆర్, హరీష్ రావు..

హైదరాబాద్, జనవరి 9: తెలంగాణ భవన్ నుంచి హుటాహుటిన వరంగల్‌కు చెందిన ప్రముఖ సంఘ సోమాజిగూడ ఆయన నివాసానికి సేవకుడు, తెలంగాణా పద్మశాలి వెళ్లారు..అక్కడ శ్రీనివాస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రామా భౌతికకాయంపై పూలమాలలు ఉంచి శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ నివాళులు అర్పించారు. సోమాజిగూడ యశోద దవాఖానలో కాగా, శ్రీనివాస్ మోక్షారామా మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఫౌండేషన్ పేరుతో పలు స్వచ్ఛంద సేవా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్యక్రమాలు చేపట్టారు. అమ్మ ఒడి), మాజీ మంత్రి హరీశ్ రావు పేరుతో అనాథలు, వృద్ధులకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారని ఈ సందర్భంగా కేటీఆర్, హరీశ్ రావు స్మరించుకున్నారు. పలు సేవా కార్యక్రమాలలో ముందు వుండే శ్రీనివాస్ అని నిత్యం పద్మశాలి సమాజ శ్రేయస్సు కోసం తపించే వారు అని , శ్రీనివాస్ మరణం పద్మశాలి సమాజానికె కాదు యావత్ తెలంగాణ కి తీరని నష్టం అని అన్నారు..

'ఒక జిల్లా, ఒక ఉత్పాదన' పథకానికిగాను ప్రధాన మంత్రికి ధన్యవాదాలు తెలిపిన యుపి విశ్వకర్మ

న్యూఢిల్లీ, జనవరి 9: వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర యొక్క లబ్ధిదారుల తో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యం ద్వారా ఈ రోజు న భేటీ అయ్యారు. ఈ కార్యక్రమం లో దేశ వ్యాప్తం గా వేల కొద్దీ 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర' లబ్ధిదారులు, ఇంకా కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, విధాన సభ ల సభ్యులు మరియు స్థానిక ప్రతినిధులు పాలుపంచుకొన్నారు.

ఉత్తర్ ప్రదేశ్ లోని గోరఖ్ పుర్ నివాసి , టెరాకటా సిల్క్ వ్యాపారాన్ని చేస్తున్న కుటుంబం లో ఒక సభ్యుడు అయిన శ్రీ లక్ష్మీ ప్రజాపతి 12 మంది సభ్యుల తో మరియు సుమారు గా 75 మంది సహచరుల తో కలసి లక్ష్మీ స్వయం సహాయ సమూహాన్ని ఏర్పాటు చేసుకొన్నట్లు ప్రధాన మంత్రి కి వివరించారు. ఈ స్వయం సహాయ సమూహం యొక్క సామూహిక వార్షిక ఆదాయం సుమారు గా ఒక కోటి రూపాయలు ఉన్నట్లు శ్రీ లక్ష్మీ ప్రజాపతి తెలిపారు. 'ఒక జిల్లా, ఒక ఉత్పాదన' (వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్.. ఒడిఒపి) కార్యక్రమం లో భాగం గా ఏయే ప్రయోజనాల ను అందుకొంటున్నది చెప్పాలంటూ ప్రధాన మంత్రి వాకబు చేసిన మీదట శ్రీ లక్ష్మీ ప్రజాపతి జవాబిస్తూ, ఈ పథకం విషయం లో రాష్ట్ర ముఖ్యమంత్రి యొక్క దృష్టికోణాని కి ధన్యవాదాల ను తెలియ జేశారు. ప్రతి ఒక్క చేతివృత్తి కళాకారుడు ఒక టూల్ కిట్ ను, విద్యుత్తు ను మరియు మట్టి తయారీకై ఉపయోగపడే యంత్రాల ను ఎటు వంటి ఖర్చు లేకుండానే అందుకొన్నట్లు; వీటితో పాటు గా జాతీయ స్థాయి లో ఏర్పాటు అయ్యే వివిధ ప్రదర్శనల లో పాలుపంచుకొనేందుకు ఒక అవకాశాన్ని కూడా దక్కించుకొన్నట్లు చెప్పారు. వేరు వేరు పథకాల అమలు అంశం లో మునుపటి ప్రభుత్వాల తో పోలికల ను శ్రీ ప్రజాపతి ప్రస్తావిస్తూ, టాయిలెట్స్, పిఎమ్ కిసాన్ సమ్మాన్ నిధి, ఒడిఒపి ల వల్ల కలుగుతున్న ప్రయోజనాల ను వివరించారు. ఆ తరహా పథకాల ను గురించిన చైతన్యం వార్తాపత్రికల లో వస్తున్న ప్రకటన లు మరియు క్షేత్ర స్థాయి లో ప్రభుత్వ అధికారులు నిర్వహిస్తున్న కార్యక్రమాల ద్వారా ఏర్పడిందని తెలిపారు. 'మోదీ కీ గ్యారంటీ కీ గాడీ' ('మోదీ యొక్క హామీ ని మోసుకు వచ్చే బండి') గ్రామాల ను చేరుకొన్న వేళ ప్రజల లో పెద్ద ఎత్తున పెల్లుబుకుతున్న ఉత్సాహం ఒక్కటే కాకుండా ఆ సందర్భం లో ప్రధాన మంత్రి ప్రసంగం కూడాను భారీ ఎత్తున జనసమూహాన్ని ఆకట్టుకొంటోంది అని శ్రీ ప్రజాపతి తెలిపారు. టెరాకటా సిల్క్ ఉత్పత్తులు బెంగళూరు, హైదరాబాద్, లఖ్‌నవూ, దిల్లీ లు సహా ప్రతి ఒక్క మెట్రోపాలి టన్ సిటీ లోను మహారాష్ట్ర, గుజరాత్, తమిళ నాడు మొదలైన రాష్ట్రాల లోను అమ్ముడవుతున్నాయి అని ఆయన అన్నారు. పిఎమ్ విశ్వకర్మ యోజన వెనుక గల ఆలోచన ను గురించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ వివరిస్తూ, అది జీవనం లో మార్పు ను తీసుకు వచ్చేటటువంటి ఒక పథకం అని, అది చేతివృత్తి కళాకారులందరి కి ఆధునిక పనిముట్టుల ను మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేటటువంటి పథకం అని వ్యాఖ్యానించారు. శ్రీ ప్రజాపతి తాను ఉంటున్న ప్రాంతం లో విశ్వకర్మ యోజన ను గురించిన అవగాహన ను పెంపొందింప చేయవలసింది అంటూ ఆయన ను ప్రధాన మంత్రి కోరారు. వోకల్ ఫార్ లోకల్, ఇంకా వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ కార్యక్రమాల కు ప్రభుత్వం కట్టబెడుతున్న ప్రాధాన్యాన్ని ప్రధాన మంత్రి వివరించారు. అలాగే ఈ పథకాలు సఫలం అయ్యేటట్టు ప్రజలు భాగస్వామ్యం పంచుకోవడం మరియు వారు ప్రమేయం పెట్టుకోవడం పట్ల ప్రధాన మంత్రి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

నూతన పద్ధతులను అవలంబిస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 102 ఏళ్ల సహకార సంఘానికి ప్రధాన మంత్రి ప్రశంస

న్యూఢిల్లీ, జనవరి 9: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ, ఈ రోజు, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లబ్ధిదార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు దేశవ్యాప్తంగా వేలాది మంది వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లబ్ధిదార్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

102 ఏళ్ల సహకార సంఘం సభ్యుడు, నంద్యాలకు చెందిన సయ్యద్ ఖవాజా ముయిహుద్దీన్ ప్రధాని శ్రీ మోదీతో మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వ చొరవ వల్లే, వ్యవసాయ మౌలిక సదుపాయాల పథకం కింద నాబార్డు తమ సహకార సంఘానికి గిడ్డంగుల కోసం రూ.3 కోట్ల రుణం ఇచ్చిందని ప్రధానికి చెప్పారు. ఆ ఆర్థిక సాయంతో ఐదు గిడ్డంగులు నిర్మించామన్నారు. వాటిలో ధాన్యాన్ని నిల్వ చేసుకునే రైతులకు ఎలక్ట్రానిక్ గిడ్డంగి రశీదులు లభిస్తాయి. ఆ రసీదులతో బ్యాంకుల నుంచి తక్కువ వడ్డీకి రుణాలు పొందొచ్చు. బహుళ ప్రయోజన కేంద్రం రైతులను ఇ-మండీలు, ఇ-నామ్‌లకు అనుసంధానిస్తుంది, వ్యవసాయ ఉత్పత్తులకు మంచి ధర పొందేలా చూస్తుంది. దీనివల్ల దళారీ వ్యవస్థ పూర్తిగా తొలగిపోయిందని చెప్పారు. ఆ సహకార సంఘంలో మహిళా రైతులు, చిన్న వ్యాపారులు సహా 5600 మంది రైతులు ఉన్నారు.

100 ఏళ్లకు పైగా సహకార సంఘాన్ని నడుపుతున్న స్థానిక రైతుల స్ఫూర్తిని ప్రధాన మంత్రి అభినందించారు. సహకార బ్యాంకుల వల్ల స్థానిక రైతులు వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి గురించి తెలుసుకున్నారని ప్రధానికి చెప్పారు. నమోదు, నిల్వ సౌకర్యాలు వ్యవసాయ ఉత్పత్తులకు సాధ్యమైనంత ఉత్తమమైన ధరను పొందడంలో చిన్న రైతులకు సాయపడుతున్నాయని వివరించారు. తాను ఒక రైతు సమృద్ధి కేంద్రాన్ని కూడా నడుపుతున్నానని, ప్రభుత్వ చొరవ గత 10 సంవత్సరాల్లో తన పనిని నిజంగా మార్చిందని వ్యవస్థాపకుడు చెప్పారు. కిసాన్ క్రెడిట్ కార్డ్, ఎఫ్‌పీవో ద్వారా విలువ జోడింపు వంటి అనేక సౌకర్యాలు అందుతున్నాయని వివరించారు.

ప్రకృతి వ్యవసాయంపై మాట్లాడి ప్రధాన మంత్రి, అనేక మంది యూరియాతో పాటు నూక్ష్మ యూరియాను కూడా ఉపయోగిస్తున్నారని, ఎరువుల వాడకాన్ని తగ్గించాలని రైతులను కోరారు. రైతుల్లో నిరంతరం అవగాహన కల్పిస్తున్నామని, ఎరువుల వినియోగాన్ని హేతుబద్ధం చేసేందుకు భూసార పరీక్షలు చేయడంతోపాటు రైతులకు భూమి ఆరోగ్య కార్డులు అందజేస్తున్నట్లు ప్రధానికి వివరించారు. యూరియా, సూక్ష్మ యూరియా రెండింటినీ ఉపయోగించవద్దని, అవసరమైన చోట నూక్ష్మ పోషకాలను మాత్రమే వినియోగించాలని రైతులకు శ్రీ మోదీ విజ్ఞప్తి చేశారు. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్' స్ఫూర్తితో ప్రభుత్వం పని చేస్తోందని, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చివరి వ్యక్తికి కూడా అందుతాయని ప్రధాని భరోసా ఇచ్చారు. ఒకవేళ ఎవరైనా మిగిలిపోతే, 'మోదీ కీ గ్యారెంటీ కీ గాడి' అతనికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అందేలా చేస్తుందని చెప్పారు. పీఏసీఎస్‌ల బలోపేతానికి ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తోందని, 2 లక్షల నిల్వ కేంద్రాలను రూపొందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని ప్రధాని వెల్లడించారు.

ఎంపీ సీట్లపై వైసీపీ బస్కీలు .. ఎమ్మెల్యేలకు ఊరింతలు

అమరావతి, జనవరి 9: సిట్టింగ్ ఎమ్మెల్యే సీట్ల మార్పులు చేర్పులపై రేగిన అసంతృప్తిని నీరుగార్చే క్రమం ఒకవైపు, ఎంపీ స్థానాల్లో అభ్యర్థుల ఖరారుపై మరో వైపు వైసీపీ అధిష్టానం తలమునకలవుతోంది. అటు అసంతృప్తి ఎమ్మెల్యేలకు ఎంపీ టిక్కెట్ల గాలం వేస్తూ.. ఎంపీ టిక్కెట్టుకు తలూపని సిట్టింగ్లకు ఊరింతల తాయిలాలతో అధిష్టానం జోగొడుతోంది. అలిమికాని చోట పాత అభ్యర్థులనే రంగంలోకి దించుతోంది. ఇక ఎంపీ స్థానాలపైనా దృష్టి కేంద్రీకరించింది. పాత ఎంపీల స్థానంలో కొత్త అభ్యర్థుల కోసం అన్వేషిస్తోంది. ఎమ్మెల్యే అభ్యర్థులే ఎన్నికల ఖర్చు భరిస్తారని, ఎంపీగా పోటీ చేయాలని సిట్టింగ్ ఎమ్మెల్యేలను ఊరడిస్తోంది. అలివికాని చోట పాత అభ్యర్థులకే ఛాన్స్ ఇస్తున్నట్టు సమాచారం. ఇక ఇప్పటి వరకూ ఒంగోలు ఎంపీ స్థానంపై కొనసాగిన పీటముడి వీడిపోయింది. ఒంగోలు ఎంపీ టికెట్ పైస్పష్టత వచ్చింది. సిట్టింగ్ ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డికి టికెట్ ఇచ్చే అవకాశం లేదని జరిగిన ప్రచారానికి తెరపడింది. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డితో చర్చలతో అధిష్టానం మాగుంటకు లైన్ క్లియర్ చేసినట్లు తెలుస్తోంది. సోమవారం తాడేపల్లిలోని సీఎంవోలో సీఎం జగన్ తో బాలినేని భేటీ అయ్యారు. మాగుంట శ్రీనివాసుల రెడ్డికే ఎంపీ టిక్కెట్టు ఇవ్వాలని బాలినేని శ్రీనివాస రెడ్డి అధిష్టానాన్ని ఒప్పించార. దీంతో ఎమ్మెల్యేగా బాలినేని, ఎంపీగా మాగుంగ పోటీలో ఉంటారు.

ఇక నెల్లూరు నుంచి తాను పోటీ చేస్తానని వైసీపీ రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. దీంతో ఆయన పేరునే ఖరారు చేసినట్టు తెలుస్తోంది. మచిలీపట్నం నుంచి టాలీవుడ్ దర్శకుడు వీవీ.వినాయక్‌ను పోటీకి దించేందుకు చర్చలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. కానీ వినాయక్ నుంచి సానుకూల సమాధానం లేకపోవటంతో? తాజాగా పెనమలూరు ఎమ్మెల్యే కేపీ సారథిని రంగంలోకి దించేందుకు అధిష్టానం ఆఫర్ ఇచ్చింది. సారథి మాత్రం మౌన దీక్షలో ఉన్నట్టు సమాచారం.

నంద్యాల ఎంపీ స్థానం నుంచి నటుడు అలీ, కాకినాడ నుంచి చలమలశెట్టి సునీల్ పేర్లు పరిశీలనలో ఉన్నట్టు భోగట్టా. గుంటూరు సీటును సినీ నటుడు ఆలీ ఆశిస్తున్నారు. విజయనగరం నుంచి చిన్న శీను, అనకాపల్లి నుంచి కరణం ధర్మశ్రీ పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. విజయవాడ టికెట్‌ను బీసీకి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నా..ఇంకా అభ్యర్థిని ఫైనల్ చేయలేదని తెలుస్తోంది. విశాఖపట్నం పార్లమెంటు బరిలో బొత్స ఝాన్సీ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గుంటూరు నుంచి లావు శ్రీ కృష్ణ దేవరాయలును రంగంలోకి దించాలని అధిష్టానం భావిస్తోంది. కానీ లావు కృష్ణదేవరాయలు మాత్రం తాను నరసరావు పేటను వదిలేది లేదని స్పష్టం చేశారు. ఇంత ఒత్తిడిలోనూ నరసరావుపేట నుంచి మోదుగుల వేణుగోపాలరెడ్డి పేరును ఓకే చేసే అవకాశం ఉంది.

కర్నూల్ ఎంపీ బరిలో గుమ్మనూరి జయరామ్, నరసాపురం నుంచి గోకరాజు రంగరాజు పేర్లు పరిశీలనలో ఉన్నాయి. రాజమండ్రి బరిలో అనుసూరి పద్మలత, బాపట్ల నుండి నందిగం సురేష్ పేరు కూడా వినిపిస్తోంది. వాస్తవానికి కొండెపి నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని నందిగం సురేష్ను అధిష్టానం ఆదేశించింది. కానీ స్థానిక కేడర్ నుంచి వ్యతిరేకత రావటం, అలాగే బాపట్ల ఎంపీ స్థానంలో సరైన అభ్యర్థి కనిపించక పోవటంతో నందిగం సురేష్ పేరును పరిశీలిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇక తిరుపతి నుంచి గురుమూర్తి, కడప నుంచి అవినాష్ రెడ్డి, రాజంపేట నుంచి మిథున్ రెడ్డి పేర్లు దాదాపు కరారైనట్టే. అనంతపురం ఎంపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా శంకర నారాయణ, హిందూపురం ఇన్‌ఛార్జ్‌గా శాంత, అరకు ఇన్‌ఛార్జ్‌గా భాగ్యలక్ష్మిని ఇప్పటికే వైసీపీ అధిష్టానం అధికారికంగా ప్రకటించిన విషయం విధితమే.

రెవెన్యూ శాఖలో విప్లవాత్మక మార్పులు చేస్తున్నాం-మంత్రి ధర్మాన..

అమరావతి, జనవరి 9:భారతదేశంలో భూమిపై హక్కులు అనే విధానంపై క్లారిటీ కోసం గతంలో అనేక ప్రయత్నాలు జరిగాయని ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ 1989లో కేంద్ర ప్రభుత్వం ప్రొఫెసర్ డీసీ వైద్య ద్వారా కమిషన్ నియమించి ఎలాంటి రికార్డుల వ్యవస్థ ఉండాలో నివేదిక కోరారని చెప్పారు.ఆ కమిషన్ మన దేశంలో టైటిల్‌కి గ్యారెంటీ ఉండే వ్యవస్థ తీసుకురావాలని సిఫారసు ఇచ్చిందని చెప్పారు. ఇప్పటికిప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తానంతట తానుగా టైటిలింగ్ యాక్ట్ తీసుకురాలేదని చెప్పారు.

దేశ వ్యాప్తంగా టైటిలింగ్ యాక్ట్ తీసుకురావాలని ప్లానింగ్ కమిషన్, కేంద్ర ప్రభుత్వం 30 ఏళ్లుగా అధ్యయనం చేస్తోందని అన్నారు. శిస్తు వసూలు చేసుకోవడానికి 1బీ, అడంగల్ వంటివి మత్రమే తెచ్చారని తెలిపారు. భూమిపై ఇన్వెస్ట్‌మెంట్ పెట్టి ప్రాజెక్టులు టేకప్ చేసేలోపు కొన్ని వివాదాలు తలెత్తుతున్నాయని చెప్పారు. అందుకే దేశవ్యాప్తంగా 2019లోనే టైటిల్ గ్యారెంటీ చట్టాన్ని తీసుకురావాలని కేంద్రప్రభుత్వం ప్రయత్నించిందని గుర్తుచేశారు.

టైటిలింగ్ గ్యారెంటీ చట్టాన్ని తీసుకురావాలని, అన్ని రాష్ట్రాలకు నీతి ఆయోగ్ సూచించిందని అన్నారు. నీతి ఆయోగ్ సూచనలమేరకు 2019లోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రపతికి పంపారని తెలిపారు. రెండుసార్లు వెనక్కి వెళ్లొచ్చి.. 2023లో ఆమోదం పొందిందని చె?ప్పారు. దేశంలోనే సివిల్ కోర్టుల్లోని వివాదాల్లో 66శాతం భూములకు సంబంధించిందేనని చెప్పారు. ఆ 66 శాతంలో లక్ష ఆదాయంలోపు ఉన్నవారి కేసులో 90 శాతం ఉన్నాయని పేర్కొన్నారు. ఎన్సీఆర్బీ రికార్డుల ప్రకారం 60 శాతం హత్యలు భూ వివాదాలు వల్ల జరుగుతున్నాయని అన్నారు.

కాగా, 17 వేల గ్

విద్యార్థులలో ఉన్న సృజనాత్మకత వెలికి తీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయి

–జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.

సంగారెడ్డి, జనవరి 9: (నేటినిజం ప్రతినిధి): విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యత వెలికి తీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు.

సోమవారం పట్టణంలోని శాంతినగర్ లో గల సెయింట్ ఆంథోనీ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి స్థానిక శాసనసభ్యులు చింతా ప్రభాకర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయుక్తమవు తాయనా న్రు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలనే ఉద్దేశంతో జిల్లాస్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రోజు పుస్తకాలు చదవడమే కాకుండా, సబ్జెక్టుపై గ్రిప్ ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఆసక్తితో ఆలోచిస్తే సబ్జెక్ట్ నాలెడ్జ్ పెరుగుతుందని, రాబోయే రోజుల్లో కొత్త కొత్త ఇన్నోవేషన్ రూపకల్పన జరగాలని ఆశించారు. సమస్యను విశ్లేషించే విధంగా చదివి ఆలోచించి కొత్త ఆవిష్కరణలకు రూపకల్పన చేయాలని హితువు

పలికారు. ఈ సందర్భంగా ఆమె తన చిన్ననాటి రోజులలో సైన్స్ ఫెయిర్ లో చేసిన ఎగ్జిబిట్స్ గురించి గుర్తు చేసుకున్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనకు సుమారు 800 నుండి 900 వరకు ఎగ్జిబిట్స్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొంటున్న విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. అనంతరం కలెక్టర్ ఎగ్జిబిట్స్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆయా ఎగ్జిబిట్స్ ను సందర్శించి, పరిశీలించారు. విద్యార్థులను ఆయా ఎగ్జిబిట్స్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్,జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, స్కూల్ కరస్పాండెంట్ సల్ మోహన్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి విజయకుమార్, డిఇసిబి సెక్రెటరీ లింబాద్రి, ఎంఈఓ లు, నిర్వాహక కమిటీలు, మీడియా కోఆర్డినేటర్ జాకీర్ హుస్సేన్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి ఆపద్బంధువు వెస్సో ట్రస్ట్

విజయవాడ జనవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); ఆపదలో ఉన్న వారికి మేమున్నామంటూ వెస్సో ట్రస్ట్ ముందుకు వచ్చి దాతలనుంది విరాళాలు సేకరించి ఆర్థిక సాయ యాన్ని అందించింది. తాజా గా విజయవాడ నివాసి యెదురేశ్వరపు జగదీష్(32) ఒక చిరు ఉద్యోగి. వీరి భార్య ఏడు నెలల గర్భంలోనే 650 గ్రాముల బరువుతో (ప్రిమెచ్యూర్ బేబీ) మగ శిశువుకు జన్మ నిచ్చారు. బిడ్డ ఎదుగుదలకు ఒక కిలో బరువు వచ్చే వరకూ ఇంక్యూబేటర్ లో 45 రోజుల పాటు ఉంచాలని వైద్యుల సలహా. మొత్తం వైద్యానికి సుమారుగా 10 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా. తన కంపెనీ ఇన్సూరెన్స్ ద్వారా 5 లక్షలు మరియు స్వయంగా 2 లక్షలు వైద్యం నిమిత్తం ఖర్చు చేశారు. బంధు మిత్రులు కూడా కొంత ఆర్థిక సహాయం చేశారు. వెస్సో గురించి తెలుసుకొని, గౌరవ దాత నవిరి సాంబశివరావు ద్వారా ఒక లక్ష రూపాయిల ఆర్థిక సహాయం చేయమని వెస్సోను కోరారు. వెస్సో గౌరవ దాతల సహకారంతో జగదీష్ కు ?47400/– అందజేసింది. ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ తన బిడ్డను రక్షించు కొనటానికి తాపత్రయపడుతున్న ఒక తండ్రికి తగు ఆర్థిక సహాయం చేసి, ఆ శిశువును ఆదుకొన్న గౌరవ దాతలకు పేరు పేరునా ధన్యవాదములు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారిద్దాం

–జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి.

–జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి, జనవరి 9: (నేటినిజం ప్రతినిధి):సంగారెడ్డి, జనవరి 8 (నేటి నిజం ప్రతినిధి) జిల్లా అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి కోరారు.

జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి అధ్యక్షతన సోమవారంజడ్పీ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్

సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో పంచాయతీరాజ్, విద్య, వైద్యం, వ్యవసాయం నీటిపారుదల, ఉపాధి హామీ, పశుసంవర్ధకం, ఆర్ అండ్ బి, తదితర శాఖలపై చర్చ జరిగింది.

ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, ఎంపీపీ లు, జడ్పిటిసిలు పలు సమస్యలను సభాముఖంగా కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించాల్సిందిగా కోరారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సభలో తమ దృష్టికి తీసుకువచ్చిన వివిధ సమస్యలను ఆయా శాఖల అధికారులచే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా అధికారులందరూ తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

గ్రామాభివృద్ధిలో కీలకమైన నీటి సరఫరా, పారిశుద్ధ్యం సజావుగా జరిగేలా చూడాలన్నారు. గ్రామాల్లో ఉన్న పాఠశాలలు, ఆస్పత్రులు, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ బాగా జరగేలా పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులు, ఇంజనీరింగ్ పనులు ప్రాపర్ గా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. జిల్లా అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు.

జిల్లా పరిషత్ చైర్పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ చేసే పనులకు సంబంధించి ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ సహకారం పూర్తిస్థాయిలో ఉండాలన్నారు.

సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజల అవసరాలకు సంబంధించి గత ప్రభుత్వం మంజూరు చేసిన పనులు కొనసాగించాలని, నిష్పక్షపాతంగా అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి సమదృష్టితో చూడాలన్నారు.

జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం అందరికీ అవసరమని, ప్రభుత్వం మారినా, అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి ప్రజల అభివృద్ధి సంక్షేమానికి పార్టీలకతీతంగా కలిసికట్టుగా పనిచేద్దామన్నారు.

నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి మాట్లాడుతూ ఏ సమస్యలున్న ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, ప్రారంభించిన పనులను కొనసాగిస్తారని, పార్టీలకతీతంగా ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారవచ్చు కానీ, వ్యవస్థ కంటిన్యూయస్ ప్రాసెస్ అని, ప్రభుత్వ ప్రాధాన్యతలు మాత్రమే మారతాయని అన్నారు. ప్రజా పాలనలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి అర్హులకు అందించాలన్నారు. అన్ని సమస్యలను పరిష్కరించుకునే దిశగా అందరూ సమన్వయంతో కలిసి ముందుకు వెళ్లాలని అన్నారు. ఫండ్స్ అన్నది పార్టీలకతీతంగా పారదర్శకంగా కేటాయించాలని, అధికారులు భేదాభిప్రాయాలు చూపకుండా పనిచేయాలని కోరారు.

సభ ప్రారంభానికి ముందు జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన పనులను కంటిన్యూ చేయాలని తీర్మానం ప్రవేశపెట్టగా,జడ్పీ చైర్పర్సన్ ఆమోదం తెలపగా, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి బలపరిచారు.

ఈ సమావేశంలో ఎంపి బిబీ పాటిల్,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,ఎం ఎల్ సి యాదవ రెడ్డి,ఎంపీఎలు,జెడ్ పిటిసిలు,ఆయా శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

నిర్దిష్ట గడువులోపు సీఎంఆర్ లక్ష్యాన్ని సాధించాలి–కలెక్టర్లకు సూచన

సంగారెడ్డి, జనవరి 9: (నేటినిజం ప్రతినిధి):నిర్దిష్ట గడువులోపు సీ.ఎం.ఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) లక్ష్యాన్ని సాధించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులతో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సీ.ఎం.ఆర్ ప్రగతిపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు.

రైస్ మిల్లులకు సీఎంఆర్ కింద కేటాయించిన ధాన్యాన్నివేగవంతంగా మిల్లింగ్ జరిపించి, కోటా మేరకు ఎఫ్ సీ ఐ కి బియ్యం నిల్వలు చేరవేసేలా పర్యవేక్షణ జరపాలన్నారు. గత డిసెంబర్ 31 నాటికే ఎఫ్.సి.ఐకి సీ.ఎం.ఆర్ కోటాను చేరవేయాల్సి ఉన్నప్పటికీ, అనేక జిల్లాలలో మిల్లింగ్ ప్రక్రియ పెద్ద ఎత్తున పెండింగ్ లో ఉందన్నారు. ఈ నెల 21 వరకు ఎఫ్.సీ.ఐ గడువు పొడిగించినందున, నిర్ణీత సమయంలోగా కస్టమ్ మిల్లింగ్ రైస్ నిల్వలు చేరేలా చూడాలన్నారు. రైస్ మిల్లుల వారీగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. మిల్లర్లు పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు మిల్లింగ్ జరిపేలా కృషి చేయాలని, ప్రతి రోజు కనీసం 80 నుండి 90 శాతానికి పైగా మిల్లింగ్ నిర్వహించేలా చూడాలని, కేటాయించిన ధాన్యం నిల్వలను పరిశీలించాలని, ఎక్కడైనా పక్కదారి పట్టినట్లు, అక్రమాలకు పాల్పడినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పీ.డీ.ఎస్ బియ్యం రీసైక్లింగ్ ను నిరోధించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద కుటుంబాలకు అందించే రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా గట్టి నిఘా ఉంచాలని, పోలీసు అధికారులను సమన్వయము చేస్తూ, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

అభయహస్తం దరఖాస్తులను సకాలంలో అప్లోడ్ చేయాలి –సీ.ఎస్

ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అభయహస్తం గ్యారంటీలకు సంబంధించి ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను సకాలంలో ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కలెక్టర్లకు సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా నిర్ణీత గడువులోపు ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. రోజువారీగా నమోదు తీరును పర్యవేక్షిస్తూ, క్షేత్రస్థాయిలో ఎక్కడైనా సమస్యలను గుర్తిస్తే వాటిని పరిష్కరించాలన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం ద్వారా జిల్లాలో మొత్తం 3,83,979 దరఖాస్తులు వచ్చాయని సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. వాటిలో ఇప్పటికే లక్షకు పైగా దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేయడం జరిగిందని, ముందస్తు ప్రణాళికతో దరఖాస్తులు అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. నిర్ణీత సమయంలో గా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఎస్ఓ వనజాత, డిపిఓ సురేష్ మోహన్, డిఆర్ఓ నగేష్, సివిల్ సప్లై స్ డి ఎం సుగుణ బాయ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను గురించిన అవగాహన తో ప్రధాన మంత్రిని మెప్పించిన ఛత్తీస్‌గఢ్ ఆదివాసి మహిళ

న్యూఢిల్లీ, జనవరి 9: వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర యొక్క లబ్ధిదారుల తో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యం ద్వారా ఈ రోజు న భేటీ అయ్యారు. ఈ కార్యక్రమం లో దేశ వ్యాప్తం గా వేల కొద్దీ 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర' లబ్ధిదారులు, ఇంకా కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, విధాన సభ ల సభ్యులు మరియు స్థానిక ప్రతినిధులు పాలుపంచుకొన్నారు.

ఛత్తీస్‌గఢ్ లో కాంకెర్ కు చెందిన వ్యవసాయ కుటుంబం లో సభ్యురాలైన శ్రీమతి భూమిక భువారాయా ప్రధాన మంత్రి తో సమావేశం సందర్భం లో తాను తన ఊరి లో గల 29 వన్ ధన్ సమూహాల లో ఒక సమూహాని కి కార్యదర్శి గా పని చేస్తున్నానని, వన్ ధన్ యోజన్, ఉజ్జ్వల గ్యాస్ కనెక్షన్, జల్ జీవన్, ఎమ్ఎన్ఆర్ ఇజిఎ కార్డు, రేశన్ కార్డు, ఇంకా పిఎమ్ కిసాన్ సమ్మాన్ నిధి తది తర ప్రభుత్వ పథకాల ప్రయోజనాల ను తాను అందుకొంటున్నానని తెలియ జేశారు.

ప్రభుత్వ పథకాలన్నిటి పేరుల ను జ్ఞాపకం పెట్టుకొన్న శ్రీమతి భూమిక యొక్క అవగాహన కు సంతోషించిన ప్రధాన మంత్రి, ఈ వైఖరి ప్రజల కోసం ఇతోధిక ఉత్సాహం తో పని చేసేందుకు ప్రభుత్వాని కి ఉత్తేజాన్ని ఇస్తుంది అని పేర్కొన్నారు. ఆహార పదార్థాలు సకాలం లో అందుతున్నాయా? అంటూ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆరా తీశారు. ప్రభుత్వ పథకాల గురించినటువంటి సమాచారాన్ని చాలా వరకు శ్రీమతి భూమిక యొక్క కుటుంబం మరియు తల్లితండ్రులు ఏ విధం గా తెలుసుకోగలిగిందీ ప్రధాన మంత్రి వివరం గా అడిగి తెలుసుకొన్నారు. ఆమె కు మరియు కళాశాల లో చదువుకొంటున్న ఆమె చిన్న తమ్ముడికి ఆమె యొక్క తల్లితండ్రులు విద్య ను బోధిస్తూ ఉన్నందుకు శ్రీ నరేంద్ర మోదీ హర్షాన్ని వ్యక్తం చేశారు. పల్లె లోని ఇతరులు కూడా వారి వారి పిల్లల కు చదువు ను చెప్పించడం పట్ల మక్కువ ను చూపవలసింది గా ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీమతి భూమిక తన యొక్క వన్ ధన్ సమూహం మాహ్వా లడ్డూ ను మరియు ఉసిరికాయ పచ్చళ్ళ ను తయారు చేసి, వాటిని బజారు లో కిలో కు 700 రూపాయల ధర కు అమ్మగలుగుతున్నట్లు ప్రధాన మంత్రి కి తెలియ జేశారు.

ఎటువంటి ఇబ్బందుల కు తావు లేకుండా, అన్ని ప్రయోజనాలు లబ్ధిదారుల కు అందుబాటు లోకి వచ్చినందుకు ప్రధాన మంత్రి సంతృప్తి ని వ్యక్తం చేశారు.

సాధారణం గా మత్తు పదార్థం గా వాడేటటువంటి మాహ్వా ను సరి అయినటువంటి రీతి లో ఉపయోగించుకొనేందుకు ఆవిడ చేసిన ప్రయత్నాల ను కూడా ఆయన మెచ్చుకొన్నారు.

''ఆదివాసి ప్రాంతాల లో నివసిస్తున్న పౌరుల వికాసాని కి ప్రభుత్వం కంకణం కట్టుకొందని'' ప్రధాన మంత్రి అన్నారు.

వికసిత భారత్ సంకల్ప యాత్ర లబ్ధిదారులతో ప్రధానమంత్రి సంభాషణ

న్యూఢిల్లీ, జనవరి 9: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం ద్వారా వికసిత భారత్ సంకల్ప యాత్ర లబ్ధిదారులతో సంభాషించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులునహా దేశం నలుమూలల నుంచి వికసిత భారత్ సంకల్ప యాత్ర లబ్ధిదారులు వేలాదిగా ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భం గా ప్రధానమంత్రి ప్రసంగిస్తూ– 'విబిఎస్‌వై' ఇటీవలే 50 రోజులు పూర్తి చేసుకోగా, దాదాపు 11 కోట్లమంది ప్రజలు దీనితో మమేకమ య్యారని గుర్తుచేశారు. 'విబిఎస్‌వై' అంటే– ప్రభుత్వ ప్రయాణం మాత్రమే కాదని, దేశ ప్రగతి పయనానికీ ఇది ప్రతిబింబమని ప్రధాని పేర్కొన్నారు.

నేడు 'మోదీ హామీ' దేశం నలుమూలలకూ చేరుతోంది, ప్రభుత్వ పథకాల ప్రయోజనాల కోసం జీవితంలో ఏళ్ల తరబడి ఎదురుచూసిన పేదలు నేడు అర్థవంతమైన మార్పును చూస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇవాళ ప్రభుత్వ కృషితో పథకాల ప్రయోజనాలు ప్రతి లబ్ధిదారు ముంగిటకూ సకాలంలో చేరుతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో 'మోదీ హామీ' వాహనంతోపాటు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజాప్రతినిధులు కూడా ప్రజలకు చేరువవుతున్నారని తెలిపారు.

'మోదీ హామీ' ప్రపంచవ్యాప్తంగా సందడి చేస్తున్నదని ప్రస్తావిస్తూ– ఈ హామీ స్వరూపస్వభావాలు సహా ఉద్యమ తరహాలో ప్రయోజనాలు లబ్ధిదారుకు చేరడంలోగల సహేతుకతను ప్రధాని వివరించారు. అదే సమయంలో వికసిత భారత్ సంకల్పంతో పథకాల అమలులో సంతృప్త స్థాయి సాధనకుగల సంబంధాన్ని కూడా ఆయన నొక్కిచెప్పారు. పేదలు, యువత, మహిళలు, రైతులు తరతరాలుగా అనుభవిస్తున్న వేదనను ప్రధాని మోదీ ఎత్తిచూపారు. అయితే, "మునుపటి తరాల వేదన ప్రస్తుత– భవిష్యత్తరాల వారికి ఉండరాదన్నదే మా ప్రభుత్వ ఆకాంక్ష. దేశంలోని విస్తృత జనాభా చిన్నచిన్న రోజువారీ అవసరాల కోసం కూడా సంఘర్షణ పడే దుస్థితిని తప్పించడమే మా ధ్యేయం. అందుకే పేదలు, రైతులు, మహిళలు, యువతరం భవిష్యత్తుపై మేం దృష్టి సారిస్తున్నాం. మా విషయానికొస్తే–ఈ వర్గాలవారే దేశంలోని నాలుగు పెద్ద కులాలు. అందువల్ల పేదలు, రైతులు, మహిళలు, యువతకు సాధికారతతోనే దేశం శక్తిమంతం కాగలదు'' అని ప్రధాని స్పష్టం చేశారు.

ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుకూ అందాలన్నదే 'విబిఎస్‌వై' ప్రధాన లక్ష్యమని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు. యాత్ర ఆరంభం నుంచి నేటిదాకా ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల కోసం 12 లక్షల కొత్త దరఖాస్తులు అందాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా సురక్ష బీమా యోజన, జీవన్ జ్యోతి యోజన, పీఎం స్వానిధి సాయం కోసం కూడా లక్షల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. 'విబిఎస్‌వై' ప్రభావం గురించి వివరిస్తూ– యాత్రలో భాగంగా 1కోటి టీబీ చెకప్‌లు, 22 లక్షల సికిల్ సెల్ చెకప్‌లు సహా ఇప్పటిదాకా 2 కోట్ల మందికిపైగా ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు ప్రధాని చెప్పారు. గత ప్రభుత్వాల హయాంలో దేశానికి భారంగా పరిగణించబడిన పేదలు, దళితులు, అణగారిన–గిరిజన వర్గాలకు వైద్యులు నేడు చేరువవుతున్నారని ప్రధాని పేర్కొన్నారు. వీరందరికీ నేడు ఏటా రూ.5 లక్షల విలువైన ఆరోగ్య బీమా, పేదలకు ఉచిత డయాలసిస్, జనౌషధి కేంద్రాల్లో చౌకధరకు మందులు అందించే ఆయుష్మాన్ యోజనను కూడా ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ''దేశవ్యాప్తంగా నిర్మించబడిన ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు గ్రామాలకు, పేదలకు పెద్ద ఆరోగ్య ప్రదాయనులుగా మారాయి" అని ప్రధాని అన్నారు.

దేశంలో మహిళా సాధికారతపై ప్రభుత్వ ప్రభావాన్ని ప్రధాని మోదీ ప్రస్తావిస్తూ– ముద్ర యోజన కింద రుణలభ్యతతోపాటు బ్యాంక్ మిత్ర, పశుసఖి, ఆశా కార్యకర్తలుగా కీలకపాత్ర పోషిస్తున్న మహిళల గురించి వివరించారు. గత 10 సంవత్సరాల్లో 10 కోట్ల మంది మహిళలు స్వయం సహాయ సంఘాలలో సభ్యులయ్యారని, వారి అభ్యున్నతి కోసం రూ.7.5 లక్షల కోట్లకుపైగా ఆర్థిక సహాయం అందించామని శ్రీ మోదీ గుర్తుచేశారు. దీనివల్ల కొన్నేళ్ల వ్యవధిలో వీరిలో చాలామంది లక్షాధికారి సోదరీమణులుగా మారారని ప్రధాని అన్నారు. ఈ విజయం స్ఫూర్తితో లక్షాధికారి సోదరీమణుల సంఖ్యను 2 కోట్లకు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తదనుగుణంగా 'విబిఎస్‌వై'లో భాగంగా దాదాపు లక్ష డ్రోన్‌లను ప్రదర్శించిన 'నమో డ్రోన్ దీదీ' పథకం గురించి ప్రధానమంత్రి ప్రస్తావించారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా ఉద్యమ స్థాయిలో కొత్త టెక్నాలజీలతో ప్రజలను అనుసంధానిస్తున్నట్లు ఆయన తెలిపారు. "ప్రస్తుతం వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగంపై మాత్రమే వారికి శిక్షణ ఇవ్వబడుతుంది. రానున్న కాలంలో ఇతర రంగాలకూ దీన్ని విస్తరిస్తాం" అని ప్రధాని మోదీ తెలిపారు.

గత ప్రభుత్వాల పాలనలో వ్యవసాయ విధానం సంబంధిత చర్చల పరిధి కేవలం ఉత్పత్తి–అమ్మకాలకే పరిమితమన్నారు. దేశవ్యాప్తంగా రైతుల నిత్య సమస్యలు పూర్తిగా విస్మరణకు గురయ్యాయని ప్రధానమంత్రి గుర్తుచేశారు. "రైతుకు ఎదురయ్యే ప్రతి కష్టాన్నీ తొలగించడమే లక్ష్యంగా మా ప్రభుత్వం అన్నివిధాలా కృషి చేస్తోంది'' అని శ్రీ మోదీ తెలిపారు. ఈ మేరకు పిఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ప్రతి రైతుకూ కనీసం రూ.30,000 వంతున బదిలీ చేయడం, 'పిఎసిఎస్'లు, రైతు ఉత్పత్తిదారు సంస్థలు వగైరాల ద్వారా వ్యవసాయంలో సహకారాన్ని ప్రోత్సహిస్తున్నామని శ్రీ మోదీ పేర్కొన్నారు. అలాగే నిల్వ సౌకర్యాల మెరుగుదలతోపాటు ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమకు ఊతమిస్తున్నామని చెప్పారు. కంది పంట పండించే రైతులు ఇప్పుడు తమ ఉత్పత్తిని ఆన్‌లైన్‌లో నేరుగా ప్రభుత్వానికే విక్రయించవచ్చని తెలిపారు. తద్వారా కనీస మద్దతు ధర లభించడమే కాకుండా అధిక ధరగల మార్కెట్లోనూ అమ్ముకునే అవకాశం ఉంటుందని ప్రధాని తెలిపారు. ఈ పథకం పరిధిని ఇతర పప్పు ధాన్యాలకూ విస్తరిస్తామని చెప్పారు. "విదేశాల నుంచి పప్పుధాన్యాల కొనుగోలుకు వినియోగించే సొమ్ము ఇకపై దేశంలోని రైతులకే లభించాలన్నది మా ఆకాంక్ష" అని స్పష్టం చేశారు.

చివరగా– 'విబిఎన్‌వై' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బృందం అంకితభావాన్ని, ఇందుకు సహకరిస్తున్న స్థానిక యంత్రాంగాల కృషిని ప్రధానమంత్రి అభినందించారు. ఈ మేరకు "ఇదే స్ఫూర్తితో మన దేశాన్ని వికసిత భారతంగా తీర్చిదిద్దడంలో చిత్తశుద్ధితో మన కర్తవ్యం నిర్వహిద్దాం'' అని పిలుపునిస్తూ ఆయన తన ప్రసంగం ముగించారు.

దేశవ్యాప్తంగా వికసిత భారత్ సంకల్ప యాత్ర 2023 నవంబరు 15న ప్రారంభమైన నాటినుంచి ప్రధానమంత్రి లబ్ధిదారులతో క్రమం తప్పకుండా సంభాషిస్తున్నారు. ఈ మేరకు వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం ద్వారా నాలుగు సార్లు (నవంబరు 30, డిసెంబరు 9, 16, 27 తేదీల్లో) లబ్ధిదారులతో ఆయన మమేకమయ్యారు. మరోవైపు గత నెలలో వారణాసి పర్యటన సందర్భంగా వరుసగా రెండు రోజులు (డిసెంబరు 17–18తేదీల్లో) లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాటామంతీ నిర్వహించారు. దేశంలో అర్హులైన లక్షిత లబ్ధిదారులందరికీ ఈ పథకాల ప్రయోజనాలు సకాలంలో చేరేలా చూడటం ద్వారా ప్రభుత్వ ప్రధాన పథకాల అమలులో సంతృప్త స్థాయి సాధన లక్ష్యంగా వికసిత భారత్ సంకల్ప యాత్ర చేపట్టబడింది.

ఈ నేపథ్యంలో 2024 జనవరి 5నాటికి యాత్రలో పాలుపంచుకున్న వారి సంఖ్య 10 కోట్లు దాటడం ద్వారా ఓ కీలక మైలురాయిని అధిగమించింది. యాత్ర మొదలయ్యాక కేవలం 50 రోజుల్లోనే ఇంత భారీ స్థాయిలో విజయవంతం కావడం విశేషం. తద్వారా వికసిత భారత సమష్టి దృక్పథం దిశగా దేశ ప్రజలను ఏకతాటిపైకి తేవడంలో ఈ యాత్ర సామర్థ్యం, దాని ఎనలేని ప్రభావం స్పష్టమవుతున్నాయి.

కెసిఆర్‌కు పట్టిన గతే జగన్‌కు పడుతుంది

–కెసిఆర్ ను కలిసేందుకు 80 సార్లు అపాయింట్మెంట్ అడిగినా ఇవ్వలేదు

–అందుకే కేసీఆర్ చివరకు మాజీ సీఎం అయ్యారు

–జగన్ కూడా తనకు అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే కేసీఆర్ లాగే మాజీ సీఎం అవుతారు

–ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు

అమరావతి జనవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఏపి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పై సంచలన వ్యాఖ్యలు చేసారు. తనకు అపాయింట్‌మెంట్ ఇవ్వని వారు ఓటమి పాలయ్యారు అని వ్యాఖ్యలు చేసారు.కేసీఆర్ సీఎంగా ఉండగా కలిసేందుకు 80 సార్లు అపాయింట్మెంట్ అడిగినా ఇవ్వలేదన్నారు. తనకు అపాయింట్ మెంట్ ఇవ్వని కేసీఆర్ చివరకు మాజీ సీఎం అయ్యారని గుర్తుచేశారు. ఒకవేళ జగన్ కూడా తనకు అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే కేసీఆర్ తరహాలోనే జగన్ మ

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుగడువు పెంపు- ప్రిన్సిపల్ మైథిలి

ఖమ్మం, జనవరి 9: (నేటినిజం ప్రతినిధి): ఐదో తరగతిలో ప్రవేశానికి గాను 2024-25 విద్యా సంవత్సరానికి ఎస్సీ,ఎస్టీ,బీసీ గురుకులాల్లో దరఖాస్తులకు గడువును జనవరి 20వ తేదీ వరకు పొడిగించినట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాల, టేకులపల్లి ప్రిన్సిపల్ మైథిలి తెలిపారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఈ ప్రవేశాలకు అర్హులని వివరించారు. ఫిబ్రవరి 11వ తేదీన రాత పరీక్ష ఉంటుందని మెరిట్ రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

చర్మ సౌందర్యానికి కేరాఫ్ బ్యూటీ టచ్...

- యువతుల,మహిళల,అందాలనుపెంచే బ్యూటీపార్లర్లకు పెరుగుతున్నఆదరణ
- మెట్రోపాలిటన్ నగరాలకుధీటుగాకాస్మొటిక్ రంగం
- ఖమ్మంలోనే మహిళలకుప్రత్యేక పార్లర్ బ్యూటీటచ్ సంస్థ ఏర్పాటుహర్షణీయం
- ఖమ్మంలోనూతన బ్యూటీటచ్..బ్యూటీపార్లర్ ప్రారంభం
- సీఐఅంజలి,కార్పొరేటర్ మిక్కిలినేని మంజులనరేంద్ర

ఖమ్మం, జనవరి 9: (నేటినిజం ప్రతినిధి): చర్మ సౌందర్యనీ పెంపొందించేందుకు ఖమ్మంలోని నూతన బ్యూటీ టచ్ బ్యూటీ పార్లర్ కేరాఫ్ గా నిలుస్తుందని సీఐ అంజలి, 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, నరేన్రీద్రలు అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని మిఠాయిపొట్లం స్వీట్ షాప్ కాంప్లెక్స్ పైన నూతన బ్యూటి టచ్ బ్యూటి పార్లర్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. నిర్వాహకులు దుర్భాకుల వినీషా, ఎర్రనాగుల అనూషలు ఏర్పాటు చేయడం వారికి ఉన్న అనుభవంతో ఈ రంగంను మరింత అభివృద్ధి పరచడంతో ఖమ్మం సిటీ మెట్రోపాలిటన్ నగరాలలో లభించే బ్యూటీ పార్లర్ సేవలను తీసుకురావడం కూడా హర్షనీయ ంమన్నారు. ప్రస్తుతం మగవారికి, ఆడవారికి ఒకే చోట బ్యూటి పార్లర్ సేవలు అందించబడటం మనం చూస్తున్నామని కానీ నిర్వాహకులు దుర్భాకుల వినీషా, ఎర్రనాగుల అనూష లు మహిళల కోసం ప్రత్యేక బ్యూటీ టచ్ బ్యూటి పార్లర్ ను ఏర్పాటు చేయడం సంతోషదాయ కమన్నారు. ఇప్పటికే ఖమ్మం జిల్లా హైదరాబాద్ కు తీసుపోని విధంగా అభివృద్ధిలో ముందు వరుసలో ఉందని, కాస్మొటిక్ రంగంలో కూడా నెంబర్ వన్ స్థానంలో నిలిచే విధంగా నిర్వాహకులు కృషి చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం బ్యూటి ట్రైనర్ బ్యూటి టచ్ మేనేజ్మెంట్ కొంగర రేవతి మాట్లాడుతూ...మహిళల కోసం ప్రత్యేకనీగా బ్యూటి టచ్ పార్లర్ ను ఏర్పాటు చేయడం తెలంగాణలోనే ప్రథమమని అమె అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు కుటుంబ సభ్యులు తదితరులున్నారు.

సంక్షేమ గురుకులాల్లో విద్యార్థుల చావులను అరికట్టాలి

- విద్యార్థుల మరణాల పై ఉన్నత అధికారులతో సమగ్ర విచారణ జరపాలి.
- రంజోల్ గురుకుల కాలేజీలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలి.
- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్
- జిల్లా అడిషనల్ కలెక్టర్ కు కెవిపిఎస్ వినతి.

సంగారెడ్డి, జనవరి 9: (నేటినిజం ప్రతినిధి): సంక్షేమ గురుకులాల్లో విద్యార్థుల మరణాల పరంపర కొనసాగుతోందని వాటిని వెంటనే అరికట్టాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈరోజు సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో అడిషనల్ కలెక్టర్ కు కెవిపిఎస్ ఆధ్వర్యంలో మెమొరాండం ఇవ్వడం జరిగింది..

ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ జిల్లాలోని సంక్షేమ గురుకులాల్లో విద్యార్థుల మరణాల పరంపర కొనసాగుతుందని అయినా అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు.ఇటీవల కాలంలో 5మంది విద్యార్థులు గురుకులాల్లో మృత్యువు వాత పడ్డారు. అందోల్ గురుకుల కాలేజీ విద్యార్థిని అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్స పొందుతూ చనిపోయింది. ముత్తంగి లోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల కాలేజీలో విద్యార్థిని చనిపోయింది. గిర్మాపూర్ గురుకుల కాలేజీలో విద్యార్థి ఉరేసుకొని చనిపోయినాడు. సిర్గాపూర్ గిరిజన గురుకులంలో భవనంపై నుండి పడి చనిపోయిందనీ అన్నారు.. ఇప్పుడు రంజోల్ సాంఘిక సంక్షేమ గురుకుల కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న బేగరి స్వప్న క్లాస్ రూమ్ లోనే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకోన్నదని అన్నారు. ఇంత మంది విద్యార్థులు చనిపోతున్న అధికారులకు పట్టడం లేదని అన్నారు. ఈ ఘటనలను చూస్తే విద్యార్థుల మీద పర్యవేక్షణ లేదు అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారు. గురుకులాల్లో పేద విద్యార్థులే చదువుకుంటున్నారు.

జిల్లాలోని గురుకులాల్లో విద్యార్థుల మరణాలపై ఉన్నత అధికారులతో సమగ్ర విచారణ జరిపి విద్యార్థుల మరణాలను అరికట్టేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. సంక్షేమ గురుకులాల్లో విద్యార్థుల మరణాలపై ఉన్నత అధికారులతో సమగ్ర విచారణ జరిపి విద్యార్థుల మరణాలను అరికట్టేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

రంజోల్ గురుకుల కాలేజీలో చనిపోయిన విద్యార్థిని స్వప్న కుటుంబానికి 25 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని

కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,మూడు ఎకరాల భూమి ఇందిరమ్మ గృహ పథకంలో ఇల్లు మంజూరు చేయాలని,వారి పిల్లలు చదువుకునే అవకాశం ఉంటే గురుకులాల్లో ప్రత్యేక పర్యిషన్ ద్వారా సీట్లు ఇవ్వాలని కెవిపిఎస్ డిమాండ్ చేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ నాయకులు మచ్చేందర్, శివశంకర్ తదితరులు ఉన్నారు.

నూతన రాజకీయ ఆర్థిక విధానాలతో థర్డ్ ఫ్రంట్ నిర్మాణం

-థర్డ్ ఫ్రంట్ అధ్యక్షులు దేవరపల్లి మహేష్ వెల్లడి

హైదరాబాద్ జనవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);నూతన రాజకీయ ఆర్థిక విధానాలతో యూనియన్ స్టేట్స్ ఆఫ్ సోషలిస్ట్ అలియాన్స్ థర్డ్ ఫ్రంట్ నిర్మాణాన్ని చేస్తున్నట్లు థర్డ్ ఫ్రంట్ అధ్యక్షులు దేవరపల్లి మహేష్ వెల్లడించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో థర్డ్ ఫ్రంట్ నిర్మాణం విధి విదానాలు వివరించారు. ప్రధానంగా జాతీయస్థాయిలోఎన్డీఏ ఇండియా కూటములు ప్రజల ఆయుషు శ్రేయస్సు ఆర్థిక అభివృద్ధిని పెంపొందించే మార్గదర్శకాలను తెలియజేయకుండా, అధికారం కోసం ఎన్నికలకు సిద్ధమవుతున్న వేళ ప్రజలకు థర్డ్ ఫ్రంట్ ఉండవలసిన వశ్యకతను ఆయన తెలియజేశారు. కేంద్రం చేసిన అప్పు, రాష్ట్రాలు చేసిన అప్పులతో కలుపుకొని ఇప్పటివరకు రెండు వందలఇరవై లక్షల కోట్ల రూపాయల వరకు అప్పులు చేశాయని, వాటికి సంవత్సరానికి 16 లక్షల కోట్ల రూపాయలువడ్డీలు కింద చెల్లిస్తున్నాయని అన్నారు. డాలర్ విలువతో పోల్చుకున్నప్పుడు మన రూపాయి విలువ 82 రూపాయలు"ఉందని ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికంగా అప్పులు చేయడం వల్ల ఆర్థిక వ్యవస్థ అప్పుల ఊబిలో చిక్కుకుపోయిందని నేటికీ రైతుల పరిస్థితి ఇవాళ రేపు ఎల్లుండి వరకే తమ బాధలు అన్నట్టుఅప్పులు అవమానాలు ఆత్మహత్యలతో నెట్టుకొస్తున్నారని అన్నారు. ఇదిలా ఉండగా, దాదాపు 35 సంవత్సరాలనుంచి రైతు ఆత్మహత్యలతో ఆర్థిక వ్యవస్థ తన రూపాల్ని మార్చుకొని నిరుద్యోగులు భవన నిర్మాణ కార్మికులువ్యాపారస్తులు బిజినెస్ సర్వీసులు బ్యాంకు ఉద్యోగులను కూడా ఆత్మహత్యలు చేసుకునే దాకా వదలడం లేదనినేటికీ భద్రత ఆర్థిక భద్రత లేని సమాజంలో కుటుంబం మొత్తం ఆత్మహత్యలు హత్యలకు గురయ్యే పరిస్థితి నెలకొన్నాయని ఆవేదనవ్యక్తంచేశారు. మరోవైపు, ఉద్యోగాలు లేక, ఇచ్చిన ఉద్యోగాలకి జీతాలు ఇవ్వలేక, జీతాలు పెంచలేక, పెన్షన్లుసమకూర్చలేక, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అయిన కాడికి అప్పులు చేస్తూ అవ అవసరమైనప్పుడు ఆస్తులను నమ్మేస్తూఅధిక ధరల భారాన్ని ప్రజల పై మోపి తమ పరిపాలన విధానం ఎలాంటిదో చెప్పకనే చెబుతున్నాయని అన్నారు. ఈ రెండు కూటముల్లో ఒకటి చట్టసభల్లో చేరి చట్టాలను నిర్వీర్యం చేస్తుంటే, మరొకటి ఉచితంగా ఇస్తామనివంచుతామని ఆర్థిక అసమానతలను మరింత పెంచడం బాధాకరమని అన్నారు. ఆర్థిక అసమానతలు ఆత్మహత్యలులేని వ్యవస్థ, సాంఘిక అణిచివేతలు హత్యలు జరగని, మెరుగైన సమ సమాజ సమగ్ర అభివృద్ధి కోసం థర్డ్ ఫ్రంట్నిర్మాణం నూతన రాజకీయ ఆర్థిక విధానాలతో ఆయన తెలియజేశ తెలియజేశారు. ఈ థర్డ్ ఫ్రంట్ లో, లో, కేం కేంద్ర రాష్ట్ర ప్రజలుఎదుర్కొంటున్న వాస్తవసమస్యలకు పక్కకి జరిగి మా థర్డ్ ఫ్రంట్ విధానాలు ఉండవని ఆయన స్పష్టం చేశారు.విదేశాలకు తరలిపోతున్న నల్లధనాన్ని ఆపుతాం. చేసిన అప్పులను సకాలంలో చెల్లిస్తాం. రైతు ఆత్మహత్యలు లేకుండాచేస్తాం. రైతులు వలసలు పెరగకుండా నివారిస్తాం. గ్రామాల సమస్యలు పట్టణాల అవసరాలను నూతన రాజకీయఆర్థిక విధానాలతో ఆర్థిక అసమానతలు ఆత్మహత్యలు లేని వ్యవస్థను నిర్మిస్తాం. వ్యాపారస్తులు చిరు వ్యాపారస్తులుకార్మికులను పరిగణలోకి తీసుకుంటాం. అవసరమైన ఉద్యోగాలను ప్రకటిస్తూ ఇచ్చిన ఉద్యోగాలకు నిర్ణీత తేదీకిఒకసారి జీతాలను పెంచుతాం పెన్షన్లు కూడా న్యాయమైన హక్కుగా అందిస్తాం. వాయు కాలుష్యం కారణంగాదేశంలో ఏడాదికి 20 లక్షల మంది ంది చనిపోతున్నారు కొన్ని కోట్ల మంది అనారోగ్యం బారిన పడుతున్నారు. ఒక్కఢిల్లీలోనే సంవత్సరంలో 50 వేల మంది చనిపోయారు, సాధ్యమైనంత వరకు వీటిని జరగకుండా చేస్తాం. వైద్యంగురించి మా ప్రణాళికలో వివరిస్తాం. కుల రహిత వర్గ రహిత సమాజాన్ని ఏర్పాటు చేస్తాం. కరోనా కారణంగాఏడాదికి రెండు మూడు లాక్ డౌన్లు విధించినప్పటికీ ఆర్థిక వ్యవస్థ ఆరోగ్య వ్యవస్థ దెబ్బతినకుండా జాగ్రత్తతీసుకుంటాం. మా విధానాలు ప్రపంచానికి ఆదర్శనీయం అనుసరణీయం గా పరిపాలనను ప్రజలకు అందిస్తాం.ఈ థర్డ్ ఫ్రంట్ నిర్మాణంలో చేరాలనుకునే పార్టీలు జనవరి 25 వ తారీకు లోగా చేరితే ప్రజలకు ఎన్నికల ముందేఒక స్పష్టత వస్తుందని, జనవరి 26 రిపబ్లిక్ డే రోజు అన్ని రాష్ట్రాల ప్రజల అభివృద్ధిని కోరుకునేలా మా థర్డ్ఫ్రంట్ ప్రణాళిక ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ సమావేశం లో ఐపిసి నేషనల్ ప్రెసిడెంట్ కెబి శ్రీధర్, గొల్లపల్లి దయానంద రావు అడ్వైజర్, పోకల కిరణ్ సామాజిక తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షులు, వెంకటేశ్వర్లు ఐఎన్ టి యు సి చైర్మన్, ఉదయలక్ష్మి ఐపిసి నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐపిసి నేషనల్ సెక్రెటరీ కట్ట రమేష్ , ఒబిసి విభాగం లాల్ భీమ్, ఒబిసి విభాగం అధ్యక్షులు కొప్పుల విజయ్ బాబు,ఐపిసి ఓబిసి స్టేట్ ప్రెసిడెంట్ నామని భాస్కర్ నేత యూత్ సెక్రెటరీ పీ.సుజాత తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులు, మత్స్యకార మహిళలతో ముచ్చటించిన కేంద్ర మంత్రి శ్రీ పరుషోత్తం రూపాల

న్యూఢిల్లీ, జనవరి 9: కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పరుషోత్తంరూపాల ఈరోజు ఒడిషాలోని జగత్సింగ్పూర్జిల్లా, పరదీప్ ఫిషింగ్ హార్బర్ లో మత్స్యకారులు, మత్స్యకార మహిళలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సాగర పరిక్రమ యాత్ర ఫేజ్ '11 కింద ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సర్టిఫికేట్లు, వివిధ పథకాల మంజూరు లేఖలు, ఉప్పునీటి కయ్యల కు సంబంధించి సబ్సిడీలు అందజేశారు. దీనితోపాటు, శ్రీ పరుషోత్తం రూపాల, పరదీప్లో పరదీప్ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ, స్థాయిపెంపునకు సంబంధించిన ప్రాజెక్టుకుశంకుస్థాపన చేశారు.

సాగర పరిక్రమ, ఒడిషాలోని కేంద్రపార జిల్లా యాత్రఖరినసి ఫిషింగ్ ల్యాండింగ్ సెంటర్ను చేరుకుంది.అక్కడ మత్స్యకారులు, మత్స్య రైతులు పరస్పర సహకారంతో సాగిస్తున్న కృషిని మంత్రి తిలకించారు. మన మత్స్య కారులు సాగిస్తున్న నిరంతర కృషిని శ్రీరూపాల ఈ సందర్భంగా గుర్తించారు.

మత్స్యకారులే కీలకశక్తిగా ఉన్నారంటూ కేంద్ర మంత్రి అనడంతో వారు ఎంతో సంతోషించారు.ఈ యాత్ర ద్వారా వారి జీవితాలలో కలగనున్న మార్పు గురించి కూడా వారు చెప్పుకుంటున్నారు. కేంద్ర మంత్రితో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో మత్స్యకారులు, వివిధ పథకాల లబ్దిదారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ రంగానికి సంబంధించిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన బయోఫ్లాక్, ఆర్.ఎ.ఎస్, శీతల గిడ్డంగుల అభివృద్ధి వంటి వాటి గురించి వారు ప్రస్తావించారు. లబ్దిదారులకు కిసాన్క్రెడిట్ కార్డులు అందజేశారు.

ఆతర్వాత మంత్రి మత్స్యకారుల ఇళ్లవద్దకు వెళ్లి వారితో మాట్లాడారు. వారు ఎదుర్కొంటున్న వలు సవాళ్లగురించి , సమస్యల గురించి వారు వివరించారు. మత్స్యకారులు ఎదుర్కొంటున్న వివిధ సవాళ్లవిషయంలో తగిన చర్యలు తీసుకుంటామని శ్రీ రూపాల హామీఇచ్చారు.

సుమారు 5500 మంది మత్స్యకారులు, వివిధ, మత్స్యకార రంగానికి చెందిన స్టేక్ హోల్డర్లు, ఈ రంగంలో విశేష అనుభవం కలిగినవారు సాగర పరిక్రమ 11 కార్యక్రమానికి వివిధ ప్రాంతాలనుంచి హాజరయ్యారు.

??ఒడిషా ప్రభుత్వ ఎఆర్డి విభాగం, వ్యవసాయం, రైతు సాధికారత శాఖ మంత్రి శ్రీ రణేంద్ర ప్రతాప్ నవాయిన్, పరదీప్ ఎం.ఎల్.ఎ శ్రీ సంబిత్ రౌత్రాయ్, డిఒఎఫ్జాయింట్ సెక్రటరీ శ్రీమతి నీతుకుమారి ప్రసాద్, ఎన్.ఎఫ్డి.బి చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ ఎల్.నరసింహమూర్తి, ఇతరప్రభుత్వ అధికారులు, పరదీప్ ఫిషింగ్ హార్బర్ వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

సాగర పరిక్రమ యాత్ర '11 2024 జనవరి 7 వ తేదీన ప్రారంభమైంది. ఇది ఒడిషాలోని గంజాం, పూరి

జిల్లాలోపూర్తి అయింది. సాగరపరిక్రమ అనేది కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన భారీ కార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున మత్స్యకారులను కలుసుకుంటారు. వారి సమస్యలు తెలనుకుంటారు. మత్స్యకార గ్రామాలలో వాస్తవ పరిస్థితులను అంచనావేస్తారు. సుస్థిర చేపలవేటను ప్రోత్సహిస్తారు.ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు చిట్టచివరి లబ్ధిదారుకు కూడా చేరేలా చర్యలు తీసుకుంటారు.

టిటిడి అడ్వైజరీ వైస్ చైర్మన్‌గా మెట్టు రాఘవేంద్ర రావుకు ఘన సన్మానం

హైదరాబాద్ జనవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తిరుమల తిరుపతి దేవస్థానం అడ్వైజరీ వైస్ చైర్మన్ గా మెట్టు రాఘవేంద్ర ను వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం నియమించారు.

అట్టి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై హైదరాబాద్ నగరానికి వచ్చిన మెట్టు రాఘవేంద్ర ను జూబ్లీహిల్స్ లోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్, పెంటం రాజేష్, గౌట్ గణేష్ ,రజనీష్ శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమ మరియు శాలువాతో సత్కరించారు. పెద్దలు మెట్టు ప్రసాద్ మెట్టు విజయకుమార్, డాక్టర్ మెట్టు శ్రీకాంత్, రజనీకాంత్, వినయ్ లు ఘనంగా సన్మానించారు.

జె&కె, లద్దాఖ్‌లో మరో నాలుగు ఎన్‌సీసీ యూనిట్ల ఏర్పాటుకు రక్షణ శాఖ మంత్రి ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 9: జమ్ము ం కశ్మీర్, లద్దాఖ్ కేంద్ర పాలిత ప్రాంతాల్లో మరో నాలుగు నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్సీసీ) యూనిట్లను పెంచే ప్రతిపాదనకు రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్నాథ్ సింగ్ ఆమోదం తెలిపారు. ఉధంపూర్ (జెంకె), కుప్వారా (జెంకె), కార్గిల్లో (లద్దాఖ్) ఒక్కో మిక్స్డ్ (బాలురు ం బాలికలు) సైనిక బెటాలియన్, ఉధంపూర్లో (జెంకె) ఒక ఎయిర్ స్క్వాడ్రన్ ఏర్పాటు చేస్తారు.కొత్త యూనిట్ల రాకతో, జెంకె, లద్దాఖ్లో ప్రస్తుతం ఉన్న 27,870 క్యాడెట్ల బలం 12,860 పెరుగుతుంది, ఇది 46.1% వృద్ధి. ప్రస్తుతం, డైరెక్టరేట్కు ఈ మూడు ప్రాంతాల్లో మొత్తం 10 ఎన్సీసీ యూనిట్లు, రెండు గ్రూపు ప్రధాన కార్యాలయాలు ఉన్నాయి. కొత్త ఎన్సీసీ యూనిట్ల వల్ల జెంకె, లద్దాఖ్ ప్రాంతాల్లోని యువత మనోధైర్యం పెరుగుతుంది, దేశ నిర్మాణానికి మరింతగా తోడ్పడతారు.

జన సునామీకి తాడేపల్లి పిల్లికి వణుకు - చంద్రబాబు

కర్నూల్ , జనవరి 9: ఆళ్లగడ్డలో టిడిపి బహిరంగ సభకు హాజరైన జనం ను చూస్తే తాడేపల్లిలో వైసిపి పిల్లి వణుకుతుందని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో తెలుగుదేశం పిలుస్తుంది రా కదిలి రా నిర్వహించిన సభకు అశేష జన సందోహం హాజరయ్యారు. ఈ సందర్భంగా సభకు హాజరైన జనం ఉద్దేశించి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైసిపి పాలన పేదలకు శాపంగా మారిందని చంద్రబాబు జగన్పై విమర్శలు చేశారు. అనర్హులకు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని ఆయన ఆరోపిం చారు.

నంద్యాల జిల్లా ప్రజల జోరుకు వైసీపీ ప్రభుత్వం పతనం కావడం ఖాయమన్నారు. నంద్యాల జిల్లా శ్రీశైలం మల్లన్న కొలువైన జిల్లా అన్నారు. బ్రహ్మంగారు కాలజ్ఞానం రాసిన రవ్వలకొండ ప్రాంతం ఇక్కడే ఉందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

జగన్ పాలనలో ఆంధ్రరాష్ట్రం పూర్తిగా నష్టపోయిందని వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. ప్రశ్నిస్తే అక్రమంగా కేసులు పెట్టి అరెస్ట్ చేయిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు జీవితాలతో జగన్ ప్రభుత్వం ఆడుకుంటుందని చంద్రబాబు నాయుడు అగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలనకు పరిశ్రమలు మూసివేసే పరిస్థితి నెలకొందన్నారు. జగన్ రాయలసీమ ద్రోహి అని చంద్రబాబు ఆరోపించారు.

మన భూముల్లో జగన్ బొమ్మలేంటి.

మన పొలాల్లో జగన్ బొమ్మలేంటి.. అని చంద్రబాబు ప్రశ్నించారు. ఈ ముఖ్యమంత్రి రంగులు, బొమ్మల పిచ్చొడని ఎద్దేవా చేశారు.ప్రజలకు ఏమి చేశారని వైసీసీ యాత్రలు చేపట్టిందని బాబు ప్రశ్నించారు. జగన్ రెడ్డి రాయల సీమ ద్రోహి అని, జగన్ మాటలు విని మరోసారి మోసపోవద్దని చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల జీవితాలతో జగన్ చెలగాట మాడుతున్నాడని విమర్శించారు. రాయలసీమకు గోదావరి నీళ్లు తీసుకురావడమే తన కల, గోదావరి నీళ్లు తెచ్చి రాలయసీమను సస్యశ్యామలం చేస్తానని చంద్రబాబు అన్నారు. జగన్ పాలనలో రాయలసీమకు ఒక్క ప్రాజెక్టు అయినా వచ్చిందా.. అని చంద్రబాబు ప్రశ్నించారు. ప్రాజెక్టుల్లో తాము చేసిన ఖర్చులో 20 శాతం కూడా వైసీపీ ఖర్చు చేయలేదని మండిపడ్డారు. అంగళ్లలో ఉన్నప్పుడు తనపై తప్పుడు కేసు పెట్టారని మండిపడ్డారు.

నంద్యాల ప్రజల ఉత్సాహం చూస్తే వైకాపా పతనం ఖాయం

నంద్యాల జిల్లా ప్రజల ఉత్సాహం చూస్తోంటే.. వచ్చే ఎన్నికల్లో వైకాపా పతనం ఖాయమనిపిస్తోందని తెదేపా అధినేత అన్నారు. జన సునామీ చూసి ఇప్పటికే టిడిపి ఎంపీలు ,ఎమ్మెల్యేలు వణుకుతున్నారన్నారు. అంతకుముందు నంద్యాల జిల్లా ప్రజలకు ఆయన కొత్త ఏడాది, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ జిల్లాలోని ఏడు స్థానాల్లో తెదేపా గెలవబోతోందన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో యువత నిరుద్యోగులుగా మారిన విషయాన్ని చంద్రబాబు గుర్తు చేశారు. ఎక్కడ చూసినా విధ్వంసక పాలన. రాష్ట్రానికి మళ్లీ స్వర్ణయుగం కావాలా.. రాతి యుగం వైపు వెళ్తారా అని ఆయన ప్రజలను ప్రశ్నించారు. స్వర్ణ యుగం కోసం నాతో వస్తారా.. అని పిలుపునిచ్చారు.

అనర్హులను అందలం ఎక్కించి అనేక బాధలు పడుతున్నాం. భస్మాసురుడి లాంటి నేతను తెచ్చుకొని అనేక కష్టాలు పడుతున్నాం. ఒక్క ఛాన్స్ అంటే నమ్మి అందరూ ఓటేశారు. ఒక్కసారే అని కరెంట్ తీగలు పట్టుకుంటే షాక్ కొట్టక తప్పదన్నారు.జగన్కు తెలిసింది.. రద్దులు.. కూల్చివేతలు.. దాడులు, కేసులు మాత్రమే చంద్రబాబు ఎద్దేవ చేశారు.

రాయలసీమ ద్రోహి.. జగన్..

నందికొట్కూరుకు రూ.650 కోట్లతో మెగా సీడ్ పార్క్ తేవాలనుకుంటే జగన్ వచ్చాక వాటిని సర్వనాశనం చేశార న్నారు. ఎమ్మిగనూరులో టెక్స్టైల్ పార్కును అటకెక్కించారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఓర్వకల్లుకు 15 నెలల్లోనే విమానాశ్రయం తెచ్చిన ఘనత టిడిపిదే అన్నారు. 6 మెగావాట్లతో సోలార్ పార్క్ తెచ్చేందుకు ప్రయత్నించిన విషయాన్ని గుర్తు చేశారు.

రాయల సీమలో అన్ని వనరులు ఉన్నాయి. సీమలో నీటిపారుదల ప్రాజెక్టులు మొదలుపెట్టింది ఎన్టీఆర్ అన్న విషయాన్ని గుర్తు చేశారు. ఇక్కడ నీరు ఉంటే రతనాలు పండుతాయని, స్థానిక వనరులు వాడుకుంటే బయటకు వెళ్లి పనిచేసే అవసరం లేదన్నారు. అవుకు టన్నెల్ను మేమే పూర్తి చేసినట్లు బాబు పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగా అలగనూరుకు మరమ్మతులు చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. జగన్ వచ్చాక సీమకు ఒక్క ప్రాజెక్టు అయినా వచ్చిందా? ప్రాజెక్టులపై మేం ఖర్చు చేసిన దానిలో 20 శాతం కూడా జగన్ ఖర్చు చేయలేదు. రాయలసీమ ద్రోహి.. జగన్ ఘాటుగా విమర్శించారు.

భూ రక్ష చట్టం అమలైతే ఇబ్బందులే ..

మీ భూమి పాస్బుక్లో జగన్ బొమ్మ ఎందుకు.. రికార్డులు తారుమారు చేసి అమ్ముకునేందుకు ప్రయత్నిస్తున్నారు. భూ రక్ష చట్టం అమలైతే అనేక ఇబ్బందులు వస్తాయన్నారు. ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ అని ప్రకటించిన జగన్ ఇచ్చారా?మెగా డీఎస్సీ అన్నారు.. ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదనీ ఇది ముమ్మాటికి నిరుద్యోగులను వహించడమే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వేధింపులతో అమరరాజా, జాకీ కంపెనీలు వెనక్కి వెళ్లిపోయినట్లు చెప్పారు. తిరుపతిని ఆటోమొబైల్ హబ్గా చేయాలని అనేక కంపెనీలను తెచ్చాం. కియా పరిశ్రమను తెచ్చిన ఘనత మాదే అన్నారు.వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడ్డారు

. ఐదేళ్లలో మీ జీవితాల్లో ఏదైనా మార్పు వచ్చిందా? జగన్ మాయమాటలు నమ్మి మరోసారి మోసపోయేవారు ఎవరూ లేరు. యువత భవిష్యత్తుకు నాదీ గ్యారంటీ. యువత తెదేపా-జనసేన జెండా పట్టుకొని ప్రజల్లో చైతన్యం తేవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. మీ పిల్లలకు ఉద్యోగాలు రావాలంటే నాతో కలిసి నడవాలన్నారు. నేను అందరివాడిని.. అదే నా ప్రత్యేకత" అని చంద్రబాబు పేర్కొన్నారు.ఉమ్మడి కర్నూల్ జిల్లాకు పరిశ్రమలు తెచ్చిన ఘనత టీడీపీకే చెందుతుందని చంద్రబాబు పేర్కొన్నారు.

గోవాలో నేటి నుంచి ఇంటర్నేషనల్ పర్పుల్ ఫెస్ట్ 2024

న్యూఢిల్లీ, జనవరి 9: ప్రతి ఒక్కరూ ఆసక్తికరంగా ఎదురు చూస్తున్న ఇంటర్నేషనల్ పర్పుల్ ఫెస్ట్ 2024 ఈ రోజు గోవాలో ప్రారంభం అవుతుంది. జనవరి 13 వరకు ఇంటర్నేషనల్ పర్పుల్ ఫెస్ట్ 2024 జరుగుతుంది.

వికలాంగులకు సమన అవకాశాలు, సాధికారత కల్పించడం లక్ష్యంగా ఇంటర్నేషనల్ పర్పుల్ ఫెస్ట్ 2024 నిర్వహిస్తున్నారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖకు అనుబంధంగా అంగవైకల్యం కల

'ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి కేంద్రం నిర్వహణ కోసం స్టోర్ కోడ్‌లను పంపిణీ చేసిన' కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, జనవరి 9: ఉత్పత్తిదారుగా మారిందని కేంద్ర హోం , సహకార మంత్రి అన్నారు. కానీ ఒక విడ్డూరం ఏంటంటే ప్రపంచం మొత్తానికి మందులు పంపే భారత్ లో 60 కోట్ల మంది మందులు ఖరీదైనవి కావడంతో వాటిని కొనలేక పోయారని అన్నారు. కానీ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన ఔషధి కేంద్రం ఆలోచనను ముందుకు తీసుకువెళ్లి, జనరిక్ మందుల వ్యవస్థను పటిష్టం చేయడం ద్వారా, ప్రతి పేదవాడు 8 శాతం నుండి 30 శాతం ఖర్చుతో మందులు పొందే కార్యక్రమాన్ని రూపొందించారని, ఇది గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య రంగంలో గొప్ప మెరుగుదలకు దారితీసిందని శ్రీ అమిత్ షా చెప్పారు.

గత తొమ్మిదేళ్లలో జన్ ఔషధి కేంద్రాల ద్వారా దేశంలోని పేదలకు రూ.25,000 కోట్లు ఆదా చేశామని అమిత్ షా తెలిపారు. సహకార రంగం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జన ఔషధి కేంద్రాల పరిధి పెరగబోతోందని, రానున్న రోజుల్లో గ్రామీణ పేదలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన మందులు అందుబాటులోకి వస్తాయన్నారు. ఇందులో సహకార రంగం మాధ్యమంగా మారబోతోందని సంతోషం వ్యక్తం చేశారు.

ఈ సహకార, ఆరోగ్య వ్యవస్థల కలయిక సౌభాగ్యం, మంచి ఆరోగ్యాల సంగమమని కేంద్ర హోం , సహకార శాఖ మంత్రి అన్నారు. నేడు అనేక రాష్ట్రాల్లో సహకార రంగం ద్వారా పిఎసిఎస్ లను ప్రారంభించామని, గుజరాత్, జమ్ముకశ్మీర్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, పశ్చిమబెంగాల్, ఈశాన్య రాష్ట్రాల్లో సుమారు 2300 ప్రాథమిక సహకార సంఘాలు గ్రామీణ పేదలకు తక్కువ ధరలో మందులు అందిస్తున్నాయని తెలిపారు.

మహారాష్ట్ర, బిహార్, జమ్ముకశ్మీర్, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ సహా దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఐదు పిఎసిఎస్ లకు సింబాలిక్ సర్టిఫికెట్లు ఇచ్చామని తెలిపారు. సహకార సంఘాల విస్తరణ కోసం ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ విజయవంతమైన నాయకత్వంలో సహకార మంత్రిత్వ శాఖ ఎంతో కృషి చేసిందని ఆయన అన్నారు. దీని కింద సహకార మంత్రిత్వ శాఖ సహకార సంఘాల పరిధిని పెంచిందని, 56 సహకార సంఘాల ద్వారా, సహకార మంత్రిత్వ శాఖ పేదలకు సౌభాగ్యాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో రెండు లక్షల కొత్త పిఎసిఎస్ లను ఏర్పాటు చేయాలని సహకార మంత్రిత్వ శాఖ లక్ష్యంగా పెట్టుకుందని, దేశంలోని ప్రతి గ్రామంలోని ప్రతి పంచాయతీకి ఒక పిఎసిఎస్ ఉంటుందని తెలిపారు. 2047 నాటికి సహకారం ద్వారా నిరుపేదలను సంపన్నులుగా తీర్చిదిద్దాలన్న శ్రీ నరేంద్ర మోదీ కలను సాకారం చేయాలనే సంకల్పంతో మనం ముందుకు సాగాలని శ్రీ షా అన్నారు.

పిఎసిఎస్ ప్రాతిపదిక లేకుండా సహకారానికి బ్లూప్రింట్ తయారు చేయలేమని కేంద్ర హోం , సహకార శాఖ మంత్రి తెలిపారు. రెండు లక్షల కొత్త పిఎసిఎస్ లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినప్పుడు ఉద్యమం ఎందుకు వెనుకబడిందో, పిఎసిఎస్లను ఎందుకు మూసివేశారో చర్చ జరిగిందన్నారు. ఇంతకుముందు పిఎసిఎస్ ల బైలాస్ లో వ్యవసాయ రుణాలు తప్ప మరే ఇతర పనులను చేర్చే అవకాశం లేదని విశ్లేషణలో వెల్లడైందని అన్నారు. 'అందుకే ముందుగా మోడల్ బైలాస్ రూపొందించి అన్ని రాష్ట్రాలకు పంపి విస్తృతంగా చర్చించాం. నేడు దేశంలోని అన్ని పీఏసీఎస్ లు మోడల్ బైలాస్ ను ఆమోదించాయి. మోడల్ బైలాస్ కింద కొత్త పిఎసిఎస్ లను కూడా నమోదు చేస్తున్నారు' అని వివరించారు.

గతంలో పెద్ద పిఎసిఎన్స్ ఎక్కువగా క్రెడిట్ ఏజెన్సీల పనిని చేసేవని, కానీ ఇప్పుడు పిఎసిఎస్లను మైక్రో ఏటీఎంలు, కిసాన్ క్రెడిట్ కార్డుల పనితో అనుసంధానం చేశామన్నారు. ఇప్పుడు పిఎసిఎస్లలో పశుసంవర్ధక ప్రోత్సాహక కేంద్రం, సి ఎస్ సి లను కూడా ప్రారంభించామని, రైల్వే టికెట్లు కూడా బుక్ చేసుకోవచ్చు నని తెలిపారు.

ఎల్ పి జి డీలర్ షిప్ ల విషయంలో కూడా పిఎసిఎస్ లకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించినట్లు కేంద్ర హోం , సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా తెలిపారు. పెట్రోల్ బంకుల పనితీరులో ఉన్న అడ్డంకులను పెట్రోలియం మంత్రిత్వ శాఖ తొలగించిందని, . ఇప్పుడు పిఎసిఎస్లు కూడా పెట్రోల్ బంకులను నడపవచ్చునని అన్నారు. ప్రతి ఇంటికీ 'హర్ ఘర్ నల్ సే జల్' ప్రచారాన్ని నిర్వహించడానికి సుమారు 27 రాష్ట్రాలు పిఎసిఎస్ లకు అధికారం ఇచ్చాయని ఆయన చెప్పారు. వీటితో పాటు పిఎసిఎస్లు జనరిక్ మందుల దుకాణాలు, రేషన్ షాపులు నిర్వహించనున్నాయి. ప్రస్తుతం దేశంలో 35000 పిఎసిఎన్స్ ఎరువుల పంపిణీ నిర్వహిస్తున్నాయి. కొత్త బైలాస్ కింద 22 రకాల పనులను వీటి పరిధి లో చేర్చామని, దీని వల్ల ఇప్పుడు పిఎసిఎస్ లను ఇక మూసివేయలేమని, భారీ లాభాలు వస్తాయని అన్నారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అందించిన 'ప్రధాన మంత్రి స్టోరేజ్ ' సదుపాయంతో పిఎసిఎస్లు ఇప్పుడు చాలా తక్కువ పెట్టుబడితో ఒక ఆధునిక గిడ్డంగిని నిర్మించుకోగలవని శ్రీ అమిత్ షా అన్నారు. దీని ద్వారా తమ తాలూకా, రాష్ట్రంలో వరి, గోధుమలను నిల్వ చేసే కేంద్రంగా మారడమే కాకుండా, రైతులు తమ ఉత్పత్తులను కొంతకాలం అక్కడే ఉంచుకునే సౌలభ్యాన్ని కూడా కల్పిస్తుంది. వచ్చే మూడేండ్లలో దేశంలోని పిఎసిఎస్లు ప్రపంచంలోనే అతిపెద్ద నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉంటాయన్నారు.

ఆరు నెలల వ్యవధిలో 34 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 4470 పిఎసిఎస్ దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 2373 పూర్తిగా ఆమోదం పొందాయని కేంద్ర హోం , సహకార శాఖ మంత్రి తెలిపారు. వీటిలో 248 పిఎసిఎస్లు తమ పనులను ప్రారంభించా యని, అనేక సవాళ్లు ఎదురైనా తాము కూడా వ్యాపారం చేయగలమని పిఎసిఎస్లు నిరూపించాయన్నారు.

'జన ఔషధి కేంద్రం'కు సంబంధించి సహకార మంత్రిత్వ శాఖ కార్యదర్శి నేతృత్వంలో ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, అన్ని రాష్ట్రాల ఫార్మసీ కౌన్సిల్స్, ఇంకా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో పలు దఫాలుగా సమావేశాలు నిర్వహించామని శ్రీ షా తెలిపారు. వాటిని సాఫీ గా నిర్వహించేలా పిఎసిఎన్లకు సహకరించేందుకు 40 మంది ఫీల్డ్ ఆఫీసర్లను నియమించినట్టు చెప్పారు. పిఎసిఎస్లకు ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామని చెప్పారు. 84000 పిఎసిఎస్ లు మోడల్ బైలాస్ ను ఆమోదించాయని, పిఎసిఎన్స్ కంప్యూటరీకరణకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ రూ.2516 కోట్లు ఇచ్చారని, దీని ద్వారా అన్ని పిఎసిఎస్లు 20 కొత్త రకాల పనులు చేయనున్నాయని వివరించారు. 62000 పిఎసిఎన్లను కంప్యూటరీకరించే పని ప్రారంభమైందని, 10080 పిఎసిఎస్ లలో ట్రయల్స్ జరుగుతున్నాయని, 1800 పిఎసిఎస్ లను పూర్తిగా కంప్యూటరీకరణ చేశామని తెలిపారు. ప్రస్తుతం సి ఎస్ సి గా పనిచేస్తున్న 28 వేల పిఎసిఎస్ లు 300కు పైగా కేంద్ర ప్రభుత్వ సేవలను ప్రజలకు అందిస్తున్నాయన్నారు.

ఈ భారీ సదస్సుకు వచ్చిన పిఎసిఎస్ ప్రతినిధులందరూ బైలాస్ ను జాగ్రత్తగా పాటించాలని సహకార శాఖ మంత్రి శ్రీ షా విజ్ఞప్తి చేశారు. 'భారత ప్రభుత్వ సహకార మంత్రిత్వ శాఖ ప్రతి పథకాన్ని దాని వెబ్ సైట్ ను సందర్శించడం ద్వారా చదవండి-ప్రతి పిఎసిఎన్ మీ గ్రామంలో శక్తి ,అభివృద్ధి కేంద్రంగా మారే విధంగా ముందుకు సాగండి' అని కోరారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దేశ ప్రజల ఆరోగ్యం కోసం అనేక కార్యక్రమాలను ప్రారంభించారని శ్రీ అమిత్ షా అన్నారు. ఆయుష్మాన్ భారత్ యోజన లాంటి పథకం ప్రపంచంలో మరెక్కడా లేదని, దీని కింద 60 కోట్ల మందికి రూ.5 లక్షల వరకు చికిత్సకు అయ్యే మొత్తం ఖర్చును కేంద్ర ప్రభుత్వం భరిస్తోందని చెప్పారు. 130 కోట్ల జనాభాలో ప్రతి చిన్నారికి అన్ని రకాల టీకాలు అందించడంలో మిషన్ ఇంద్రధనుష్ ఎంతగానో దోహదపడుతోంది. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి ఫ్లోరైడ్ రహిత స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. వీటితో పాటు యోగా, ఆయుష్, ఫిట్ ఇండియా వంటి అనేక కార్యక్రమాల ద్వారా పరిశుభ్రత, ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రతి ఇంట్లో మరుగుదొడ్ల ను ఏర్పాట్లు చేశారు.

ఆయుష్, ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ ఉత్పత్తులు ఈ మూడింటినీ కలపడం ద్వారా వైద్యం లేకుండా జీవించడానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రపంచానికి ఒక కొత్త భారతీయ జీవనశైలిని అందించారని కేంద్ర హోం, సహకార మంత్రి అన్నారు. 2014లో దేశ ఆరోగ్య బడ్జెట్ రూ.33,000 కోట్లు అని, ప్రధాని నరేంద్ర మోదీ దీన్ని రూ.90,000 కోట్లకు పెంచా రని తెలిపారు. దీంతోపాటు ఆరోగ్యంపై తలసరి వ్యయం రూ.1000 నుంచి రూ.2000కు పెరిగిం దని, డిజిటల్ హెల్త్‌స్ట్రక్చర్ కోసం రూ.200 కోట్లు ఖర్చు చేస్తున్నామని, గతంలో అలాంటి కేటాయింపులు లేవన్నారు.

ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన, ఆయుష్మాన్ యోజన, ప్రధాన మంత్రి ఆరోగ్య మౌలిక సదుపాయాల యోజన, ప్రధానమంత్రి స్వాస్థ్య సురక్ష యోజన, జాతీయ ఆరోగ్య మిషన్, మలేరియా రహిత భారతదేశం, సార్వత్రిక వ్యాక్సినేషన్ కోసం మిషన్ ఇంద్రధనుష్, టిబి నిర్మూలన కార్యక్రమం, మాతృ వందన యోజన, జననీ సురక్ష యోజన, జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం, ఫిట్ ఇండియా, ఖేలో ఇండియా మరియు దయాలసిస్ ప్రోగ్రామ్ వంటి అనేక కార్యక్రమాల వ్యవస్థ ను రూపొందించడం ద్వారా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పేదల , ముఖ్యంగా బాలలు, కౌమారుల ఆరోగ్యాన్ని మెరుగు పరచేందుకు కృషి చేశారని శ్రీ షా తెలిపారు. ప్రధాన మంత్రి జన్ ఔషధి యోజన కింద నేడు జన ఔషధి కేంద్రాల సంఖ్య 10 వేలకు పైగా పెరిగిందని, ఇందులో 2260కి పైగా మందులు, పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

జనరిక్ మందులు, వ్యాక్సిన్లు, చౌకైన హెచ్ఐవి మందులను సరఫరా చేయడంలో ప్రపంచ ఫార్మా రంగంలో భారత్ మొదటి స్థానంలో ఉందని సహకార మంత్రి తెలిపారు. 'ఫార్మా, బయోటెక్ నిపుణుల ఉత్పత్తిలో రెండో స్థానంలో ఉన్నాం. మొత్తం ఔషధాల ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉంది' అన్నారు. 2047 నాటికి భారతదేశం అన్ని రంగాల్లో ప్రపంచంలోనే నంబర్ వన్ గా మారుతుందని, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కల 'ఆత్మనిర్భర్ భారత్' నెరవేరుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. గతంలో భారత్ ప్రపంచానికి రూ.90145 కోట్ల విలువైన ఔషధాలను ఎగుమతి చేసేదని, ఇప్పుడు రూ.183,000 కోట్ల విలువైన ఔషధాలను ఎగుమతి చేస్తోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలు వ్యాక్సిన్ తయారు చేయలేకపోయాయని, కానీ ప్రధాని నాయకత్వంలో మన శాస్త్రవేత్తలు వ్యాక్సిన్ ను అభివృద్ధి చేయడమే కాకుండా దేశంలోని ప్రతి గ్రామంలోని నిరుపేదలకు వ్యాక్సిన్, కరోనా నుంచి రక్షించిన సర్టిఫికేట్ రెండింటినీ అందించారని శ్రీ అమిత్ షా తెలిపారు.

బోగస్ ఓట్లన్నీ టీడీపీవే -విజయసాయి రెడ్డి

అమరావతి, జనవరి 9: జనసేన గుర్తింపులేని పార్టీ, గుర్తింపులేని జనసేన పార్టీని ఎలా అనుమతించారని వైసీపీ నేత విజయసాయి రెడ్డి ప్రశ్నించారు. వైయస్ఆర్‌సీపీ ఎంపీలు విజయసాయిరెడ్డి, మార్గాని భరత్ కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి ఆరు అంశాలపై ఫిర్యాదు చేశారు. ఆ సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జనసేన పార్టీ గుర్తు గ్లాస్ జనరల్ సింబల్ అని, మొత్తం ఆరు అంశాలపై సీఈసీకి ఫిర్యాదు చేశామని మీడియాతో విజయసాయి రెడ్డి వివరించారు.

మై పార్టీ డ్యాష్ బోర్డును విదేశాల నుంచి టీడీపీ నడిపిస్తోందని, ఇల్లీగల్ ఓటర్ ప్రొఫైల్ తయారు చేస్తున్న టీడీపీపై చర్యలు తీసుకోవాలని ఈసీకి ఫిర్యాదు చేశామన్నారు. పది లక్షలకు పైగా బోగస్ ఓట్లు నమోదు చేశారని కోనేరు సురేష్ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారని, ఒక వ్యక్తికి బోగస్ ఓట్లు ఉన్నాయని ఎలా తెలుస్తుంది ? అని ప్రశ్నించారు. బోగస్ ఓట్ల గురించి బీఎల్ఓస్ చెప్పాలి, కానీ ఒక వ్యక్తి ఎలా చెబుతున్నాడు అని పేర్కొన్నారు.

ఆ ఫిర్యాదే బోగస్ అని, అతడిపై చర్యలు తీసుకోవాలని, టీడీపీ ఉద్దేశ పూర్వకంగా వైఎస్సార్‌సీపీ ఓటర్లను టార్గెట్ చేస్తోందని అన్నారు. తెలంగాణ ఓటర్లు ఏపీలో కూడా ఓటర్లుగా ఉన్నారని, ఇలాంటి డూప్లికేట్ ఓట్లను తొలగించాలని కోరామని చెప్పారు. టీడీపీ నాయకుడు లోకేష్ రెడ్ బుక్ పేరిట అధికారులను బెదిరిస్తున్నారని, అధికారుల పేర్లు నోట్ చేసుకుని, సర్వీస్ నుంచి లోకేష్ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వివరించారు. లోకేష్‌పై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఇక ఆంధ్ర, తెలంగాణ రెండు రాష్ట్రాల్లో ఒకే రోజు ఎన్నికలు నిర్వహించాలని సీఈసీని కోరినట్టు విజయసాయి రెడ్డి తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి చొరవతో కానిస్టేబుల్ భార్యకు ఉద్యోగం..

హైదరాబాద్, జనవరి 9: రాచకొండ పోలీసు కమిషనరేట్ అంబర్ పేట పోలీసు హెడ్ క్వార్టర్స్ లో సొంగా శేఖర్ విధులు నిర్వర్తిస్తూ 2021 సెప్టెంబర్ 30న రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. అతని భార్య సత్యలత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందడంతో స్థానికత కారణం చూపుతూ రెండేళ్లగా ఆమెకు ఉద్యోగం ఇవ్వడానికి గత ప్రభుత్వం నిరాకరించగా.. బాధితులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజావాణి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తమ కుటుంబ ధీనస్థితిని తెలపగా, సత్వరమే స్పందించిన ముఖ్య మంత్రి మానవతా దృక్పథంతో నిబంధనలు సడలించి ఉద్యోగం ఇవ్వాలని రాష్ట్ర డీజీపీ, రాచకొండ సీపీలకు ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం డీజీపీ రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇవ్వవలసినదిగా సీపీ రాచకొండకు ఉత్తర్వులు జారీ చేయగా, సీపీ రాచకొండ పోలీసు కమిషనర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా నియమిస్తూ అపాయింట్ మెంట్ ఆర్డర్ ఇవ్వడం జరిగింది. ప్రత్యేకంగా నిబంధనలు సడలించి ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగంలో సమర్థవంతంగా నీతి, నిజాయితీతో పనిచేయాలని, భవిష్యత్తులో కూడా వారి కుటుంబానికి అండగా ఉంటామని కమిషనర్ భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా కానిస్టేబుల్ శేఖర్ కుటుంబ సభ్యులు మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రికి, డీజీపీ కి, సీపీ రాచకొండ కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రా రెడ్డి, దివంగత కానిస్టేబుల్ శేఖర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఈటీఎస్ ఇండియాతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న ఫిజిక్స్ వాలా..



హైదరాబాద్, జనవరి 9: భారత్‌లో అతిపెద్ద విద్యా వేదిక అయిన ఫిజిక్స్ వాలా (పీడబ్ల్యూ), ప్రముఖ అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలలో చదువుకోవాలనుకునే విద్యార్థులకు సంపూర్ణ మార్గదర్శకత్వం, మద్దతును అందించడానికి, జీఆర్ఈ టీఓఈఎఫ్ఎల్ పరీక్షలకు సిద్ధం కావడానికి వారికి సహాయపడటానికి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రైవేట్ ఎడ్యుకేషనల్ అసెస్‌మెంట్, రీసెర్చ్ అండ్ మెజర్‌మెంట్ ఆర్గనైజేషన్ అయిన యూఎస్-ఆధారిత ఈటీఎస్ అనుబంధ సంస్థ ఈటీఎస్ ఇండియాతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.

ఈసందర్భంగా పీడబ్ల్యూ అధికార ప్రతినిధి గౌరవ్ గులారియా మాట్లాడుతూ? ఈటీఎస్ ఇండియాతో తమ భాగస్వామ్యం విద్యార్థులను బలోపేతం చేయడం, ప్రపంచ స్థాయి విద్యకు తగిన అవకాశాలు లేని వారి కోసం ప్రపంచ వేదికను సృష్టించడం తమ మిషన్‌లో ఒక పరివర్తనాత్మక ముందడుగు అన్నారు. మన దేశం సరిహద్దుల లోపల లేదా అంతర్జాతీయ పరిధుల్లో అయినా, ఇది విద్యార్థుల ఆకాంక్షలను పెంపొందించడానికి, వారి కలలను కొనసాగించడంలో సహాయపడటానికి నిబద్ధతను ప్రదర్శిస్తుందన్నారు.

ఈటీఎస్ ఇండియా అండ్ దక్షిణాసియా కంట్రీ మేనేజర్ సచిన్ జైన్ మాట్లాడుతూ? ఈ భాగస్వామ్యం ఔత్సాహికులకు వారి అంతర్జాతీయ ఉన్నత విద్య అవకాశాలను పెంచడానికి మెరుగైన జీఆర్ఈ, టీఓఈఎఫ్ఎల్ పరీక్ష ప్రిపరేషన్ వనరులను అందిస్తుందన్నారు. ఫిజిక్స్ వాలా టెస్ట్ ప్రిపరేషన్ నైపుణ్యం, రీచ్ ద్వారా వారి అంతర్జాతీయ ఉన్నత విద్య, ప్రపంచ కెరీర్ కలలను సులభతరం చేయడం ద్వారా భారతదేశం నుండి భవిష్యత్తు నాయకులను అభివృద్ధి చేయడానికి తాము సంతోషిస్తున్నామన్నారు.

ఇండస్ ఫుడ్ 2024ను ప్రారంభించిన శ్రీ పీయూష్ గోయల్.. ఇది భారతదేశ శక్తివంతమైన, విభిన్న ఆహార పర్యావరణ వ్యవస్థల ప్రదర్శన

న్యూఢిల్లీ, జనవరి 9: గ్రేటర్ నోయిడాలోని ఇండియా ఎక్స్‌పోజిషన్ మార్ట్‌లో 'ఇండస్ ఫుడ్ 2024' ప్రదర్శనను కేంద్ర వాణిజ్యం, పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ, జౌళి శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ ప్రారంభించారు. భారతదేశ శక్తివంతమైన, విభిన్న ఆహార పర్యావరణ వ్యవస్థను ప్రదర్శించడానికి ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవంలో స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేస్తూ, గ్లోబల్ మార్కెట్లను ఆకర్షించే సామర్థ్యాన్ని నొక్కిచెప్పిన మంత్రి భారతదేశ వైవిధ్యమైన ఆహార పరిశ్రమను ప్రశంసించారు.

భారతదేశ ఆహార ప్రాసెసింగ్ రంగం గురించి శ్రీ గోయల్ మాట్లాడుతూ, గత తొమ్మిదేళ్లలో ప్రాసెస్ చేయబడిన ఆహార ఎగుమతుల్లో 150 శాతం వృద్ధిని ప్రముఖంగా ప్రస్తావించారు. భారతదేశ వ్యవసాయ ఎగుమతులు దాదాపు 53 బిలియన్ డాలర్లుగా ఉన్నాయని మంత్రి అన్నారు. శ్రీ పీయూష్ గోయల్ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీని ఉటంకిస్తూ, సాంకేతికత, అభిరుచి కలయికకు సమయం ఆసన్నమైందని అన్నారు. రైతులకు మంచి విలువను అందించడానికి, ఉపాధిని సృష్టించడానికి, దేశ ఆదాయాన్ని పెంచడానికి పెద్ద ఎత్తున ఆహార ప్రాసెసింగ్, ఉత్పత్తి బ్రాండింగ్, ఎగుమతులపై దృష్టి పెట్టవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

ప్రపంచవ్యాప్తంగా భారతీయ ఆహారాలకు పెరుగుతున్న డిమాండ్‌ను గుర్తుచేస్తూ, దేశంలోని విభిన్న వ్యవసాయ-వాతావరణ మండలాలు, 158 ఫుడ్ అండ్ అగ్రి జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ (జిఐలు), వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ (ఓడిఓపి) చొరవ కింద జిల్లాల అంతటా 708 ప్రత్యేకమైన ఆహార పదార్థాల గుర్తింపును మంత్రి శ్రీ పీయూష్ గోయల్ వివరించారు.

'ప్రధాన్ మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన' వంటి ప్రభుత్వ ఆహార భద్రత కార్యక్రమాలు విజయవంతమయ్యాయని, 81 కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలను అందించడం, దేశంలో సున్నా ఆకలి మరణాలు ఉండేలా చూడటం అభినందనీయమన్నారు.

అదనంగా, 'భారత్ అట్టా', 'భారత్ దాల్' వంటి వ్యూహాత్మక జోక్యాల ద్వారా ఆహార ద్రవ్యోల్బణాన్ని తగ్గించే ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు.అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశ ఆర్థిక బలాలను మంత్రి ప్రస్తావించారు. ఘనమైన స్థూల ఆర్థిక పునాదులు, యువజన జనాభా విజయానికి కారణమని పేర్కొన్నారు. భారతీయ వంటకాల ఆనందాన్ని ప్రోత్సహించినందుకు సోషల్ మీడియా, గ్లోబల్ ఇన్‌ఫ్లుయెన్సర్‌లకు ఆయన ప్రశంసించారు.

వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు : టి.ఉషా విశ్వనాథ్

హైదరాబాద్, జనవరి 9: నెల రోజుల్లో 224 మంది ఆకతాయిలను పట్టుకున్న రాచకొండ షీ టీమ్స్.. బాలికలను, మహిళలను వేధించే పోకిరీలను రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని డీసీపీ ఉషా విశ్వనాథ్ తెలిపారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాల్లో మఫ్టీలో తిరుగుతూ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని, బాలికలను, మహిళలను వెంబడిస్తూ వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ వారికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారన్నారు.

రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు, ఐపిఎస్ ఆదేశానుసారం, రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షి టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు రాచకొండ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. రాచకొండ కమిషనరేట్ పరిధిలో మహిళలను, యువతులను వేదింపులకు గురిచేస్తున్న 224 మందిని (మేజర్స్-140, మైనర్స్ -84) షీ టీమ్స్ వారు అరెస్టు చేశారు. వారికి ఎల్‌బి నగర్ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆఫీసు నందు భూమిక ఉమెన్స్ కలెక్టివ్ వారి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు.

గత డిసెంబర్ లో ఫిర్యాదులు అందాయని, ఉమెన్ సేఫ్టీ వింగ్ రాచకొండ డీసీపీ టి.ఉషా విశ్వనాథ్ తెలిపారు. ఫిర్యాదులపై విచారణ చేపట్టి దర్యాప్తు పూర్తి చేశామన్నారు. అందిన ఫిర్యాదుల్లో ఫోన్ల ద్వారా వేధించినవి-60, వాట్సాప్ కాల్స్ అండ్ మెసేజెస్ ద్వారా వేధించినవి ? 120, సోషల్ మీడియా యాప్స్ ద్వారా వేదించినవి- 60, నేరుగా వేధించినవి ? 50. వాటిలో క్రిమినల్ కేసులు-12, పెట్టి కేసులు- 131, అలాగే 84 మందికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే కళాశాల విద్యార్థినులను వేధిస్తున్న పోకిరీలను అరెస్టు చేయడం జరిగిందన్నారు. తుర్కయంజాల్ లో గల ఫార్మసీ కాలేజ్ వద్ద ఈవ్ టీజింగ్ చేస్తున్నారని సమాచారం రావడంతో వెంటనే స్పందించిన షీ టీమ్ ఇబ్రహీంపట్నం అక్కడికి చేరుకొని ఈవ్ టీజింగ్ చేస్తున్నా.. ముగ్గురు పోకిరీలను అదుపులోకి తీసుకొని వారిపైన ఆదిభట్ల పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందన్నారు.

తెలంగాణలో 10కిపైగా ఎంపీ సీట్లు సాధిస్తాం.. శివరాజ్ సింగ్ చౌహాన్

కరీంనగర్, జనవరి 9:తెలంగాణ రాష్ట్రంలో 10కిపైగా ఎంపీ సీట్లు సాధించబోతున్నామని మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. మాజీ సీఎం కరీంనగర్ కు విచ్చేశారు. బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో శివరాజ్ సింగ్ చౌహాన్, బండి సంజయ్ లు పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహంపై శివరాజ్ సింగ్ చౌహాన్ దిశానిర్దేశం చేస్తున్నారు. ఈసందర్భంగా చౌహాన్ మాట్లాడుతూ కరీంనగర్ రావడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. తన కుటుంబ సభ్యులను కలిసినట్లుగా ఉందన్నారు.

దేశమంతా చర్చించుకునేలా చేసిన గొప్ప నాయకుడు బండి సంజయ్ అని, బీజేపీ చరిత్రలో ఇంతవరకు రాష్ట్రమంతా పాదయాత్ర చేసిన నాయకుడు ఎవరూ లేరని, బండి సంజయ్ ఒక్కరేనని శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. బండి సంజయ్ ను బంపర్ మెజారిటీతో గెలిపించండని పిలుపునిచ్చారు. తెలంగాణలో తొలి విజయం కరీంనగర్ నుండే శ్రీకారం చుట్టాలన్నారు. బీఆర్ఎస్ గల్లీలో లేదు.. ఢిల్లీలో లేదు.. జాతీయ పార్టీ అని చెప్పుకున్న బీఆర్ఎస్ ఎక్కడా లేకుండా పోయిందన్నారు శివరాజ్ సింగ్ చౌహాన్. మధ్యప్రదేశ్ ప్రజలంతా మ

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసిన నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు న్యాత నవీన్..

రాజన్న సిరిసిల్ల, జనవరి 9: (నేటినిజం ప్రతినిధి): ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారిని వేములవాడ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు న్యాత నవీన్ మర్యాదపూర్వకంగా కలిసి సాలువతో సత్కరించి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆది శీనన్న మరిన్ని శిఖరాలను అధిరోహించాలని వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి యూత్ కాంగ్రెస్ నాయకులు దయ్యాల జాన్, బండపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లపు ఇసాక్, మల్లారం రాజేందర్, మల్యాల కృష్ణ, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలోకి వెళ్లిన నలుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలి

అమరావతి జనవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: టీడీపీ తరపున గెలుపొంది వైసీపీలోకి వెళ్లిన నలుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని టీడీపీ ఫిర్యాదు చేయనుంది. ఈ వ్యవహారంపై బుధవారం శాసనసభ స్పీకర్‌కు ఫిర్యాదు అందించాలని టీడీపీ నిర్ణయం తీసుకుంది. వల్లభనేని వంశీ, కరణం బలరాం, వాసుపల్లి గణేష్, మద్దాల గిరిపై టీడీపీ అనర్హత పిటిషన్ దాఖలు చేయనుంది. ఇప్పటికే వైసీపీలో సస్పెండ్ అయి టీడీపీలోకి వచ్చిన నలుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు వైసీపీ ఫిర్యాదు చేసింది. టీడీపీ కూడా ఫిర్యాదు చేస్తుండటంతో అనర్హత రాజకీయం రసవత్తరంగా మారింది.

పెన్షన్ల ఊసే లేదు.. రైతుబంధు ప్రస్తావనే లేదు.. కాంగ్రెస్ సర్కారుపై ఎమ్మెల్సీ కవిత విసుర్లు..

హైదరాబాద్, జనవరి 9: ఈ నెల ఒకటిన పెన్షన్లను పంపిణీ చేయాల్సి ఉందని.. ఇప్పటి వరకు వాటి ఊసేలేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. అన్నసాగర్‌లో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిని కవిత పరామర్శించారు. అనంతరం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకటి రెండు జిల్లాల్లో మినహా అన్ని జిల్లాల్లో ఉద్యోగులకు జీతాలు చెల్లించలేదని ఆరోపించారు. రైతుబంధు నిధుల పంపిణీ ప్రస్తావనే లేదన్నారు. ప్రజా పాలనలో భాగంగా 1.20కోట్ల దరఖాస్తులు వచ్చినట్లు చెబుతున్నారని, ఆ దరఖాస్తులు ఎందుకు తీసుకున్నారో ప్రజలకు అర్థమవడం లేదన్నారు.

దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు ఇప్పటికే మీ సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 44 లక్షల మందికి కేసీఆర్ హయాంలో పెన్షన్లు అందించిందని, వారికి పెన్షన్ల మొత్తం పెంచి పంపిణీ చేయకుండా.. మళ్లీ దరఖాస్తులు తీసుకుంటారన్నారు. 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్‌ను వినియోగిస్తే కరెంటు బిల్లు చెల్లించాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందని, కాబట్టి ఆ ప్రకారం బిల్లు వస్తే ఎవరూ చెల్లించవద్దని పిలుపునిచ్చారు. అలాగే, అభివృద్ధిలో తాము ఎక్కడా ఆటంకపర్చబోమని, హామీల అమలులో సూచనలు చేస్తామని చెప్పారు. అవసరమైతే నిలదీస్తామని, కానీ జరుగుతున్న పనులు మాత్రం నిలిపివేయవద్దని సూచించారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయించడానికి, ప్రజల హక్కులను సాధించడానికి బీఆర్ఎస్ పోరాటం చేస్తూనే ఉంటుందని, ఇందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్‌లో తెలంగాణ అనే మాట మాట్లాడేది కేవలం బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్, బీజేపీలు ఎప్పుడూ కూడా పార్లమెంట్‌లో తెలంగాణ గురించి మాట్లాడలేదని విమర్శించారు. 2009లో కేసీఆర్ మహబూబ్ నగర్ ఎంపీగా పోటీ చేసినప్పటి నుంచి జిల్లాతో తనకు ప్రత్యేక అనుబంధం ఏర్పడిందని తెలిపారు. మహబూబ్‌నగర్ ఎంపీగా ఉన్నప్పుడే కేసీఆర్ తెలంగాణ తీసుకొచ్చారని గుర్తు చేశారు. పాలమూరు ప్రజల వలసలను అడ్డుకట్ట వేయడానికి కృషి చేశామని కవిత వివరించారు.

బుట్టి రాజారామ్ కాలనీలో కన్నుల పండుగగా అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ...

-అయోధ్య రామ మందిరం హిందూల 500 ఏళ్ల స్వప్నం....

-బిజెపి మీడియా జిల్లా కన్వీనర్ కటకం లోకేష్



కరీంనగర్, జనవరి 9: (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ పట్టణం బుట్టి రామ్ కాలనీ అయోధ్య రామ్ కి జై.. జై శ్రీరామ్ నామ స్మరతో మారుమోగాయి. అయోధ్య నుండి వచ్చిన అక్షింతలు, శ్రీరామ చిత్రపటాలు ,కరపత్రాల కు స్థానికశ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీ మహిళల మంగళహారతుల తో రామ భక్తుల కీర్తనాలతో కాలనీలోని పలు ప్రాంతాల మీదుగా అక్షింతలతో శోభాయాత్ర , ఇంటింటికి అయోధ్య రాముడి అక్షింతలపంపిణీ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న కటకం లోకేష్ మాట్లాడుతూ అయోధ్యలో రామ మందిరం నిర్మాణం అనేది హిందువుల చిరకాల స్వప్నవ న్నారు. నేడు ఆ కళ నెరవేరే సమయం ఆసన్నమైందన్నారు. ఇట్టి మందిర నిర్మాణం కోసం 500 ఏళ్లుగా ఎన్నో పోరాటాలు, త్యాగాలు జరిగాయని, అయోధ్యలో ఈనెల 22న భవ్య రామ మందిరం ప్రారంభమవుతుందని తెలిపారు., ప్రాణ ప్రతిష్టతో అయోధ్య రాముడు కొలువుతీరుతున్న ఆరోజును ప్రతి హిందూవుపండుగలని ర్పహించుకోవాలని అయన ఆకాంక్షించారు. ముఖ్యంగా అక్షింతలను దేవుని పూజా మందిరంలో పెట్టుకోని ,. మన ఇంట్లో తయారు చేసుకొన్న అక్షతలకు అయోధ్య నుండి వచ్చిన వాటిని కలుపుకొని శుభకార్యాలకు వినియోగించుకోవాలని సూచించారు. అలాగేజనవరి 22 అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ట రోజున ఇంటి ముందు కనీసం 5 దీపాలు వెలిగించాలని అయన ఈ సందర్భంగా కోరారు. ఇట్టి కార్యక్రమంలో వంశీ,ప్రేమ్,మహేష్, ందీప్,సంతోష్,యుగేందర్ అయ్యగారు ,కమల్ మరియు పాల్గొన్నారు

అల్ఫోర్స్ విద్యార్థులకు ఫుట్ బాల్ టెన్నిస్‌లో కాంస్య పథకాలు



కరీంనగర్, జనవరి 9: (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ పట్టణంలోని స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ బాలుర జూనియర్ కళాశాలలో కళాశాలకు చెందినటువంటి విద్యార్థులు జాతీయ స్థాయి ఫుట్బాల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ లో కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి విజయోత్సవ సమావేశానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో ఎన్నో విషయాలు నేర్చుకునేవి ఉంటాయని, ప్రత్యేకంగా విజయాలను సాధించే విధానాలను తెలుసుకుంటామని చెప్పారు. క్రీడల్లో లభించే లాభాలు మరే ఇతర అంశాల్లో సాధ్యం కాదని చెప్పారు. విద్యార్థులకు పోటీతత్వంతో పాటు సత్సంబంధాలు ఏర్పరిచే విధంగా ఉంటాయని తెలుపుతూ ప్రతి విద్యార్థి క్రీడా రంగాల్లో పాల్గొని వాటిలోని విషయాలను సముచితంగా తెలుసుకొని ఉత్తమంగా ఉండాలని సూచించారు. ప్రాథమికంగా విద్యార్థులకు కళాశాలలో ఎంపిక పరిక్ష నిర్వహిస్తామని, అందులో ప్రతిభను కనబరచిన వారికి పోటీలకు ఎంపిక చేస్తామని వారు చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో గత నెల 29వ తేదీన నుండి జనవరి 1తేదీ వరకు తమిళనాడులో జాతీయ స్థాయి ఫుట్బాల్ టెన్నిస్ ఛాంపియన్షిప్లో కళాశాలకు చెందిన ఎల్ వీక్షిత్, జి.సిరిశరణ్ అత్యుత్తమ ప్రదర్శనతో ఘన విజయం సాధించడమే కాకుండా కాంస్య పతకాలు సాధించడం చాలా హర్షదాయకమని తెలిపారు. విజేతలకు పుష్పగుచ్చాలను అందజేసి భవిష్యత్లో జరిగే మరిన్ని పోటీలలో అద్భుతమైన విజయాలను నమోదు చేసి, తెలంగాణ రాష్ట్ర కీర్తి పతాకాన్ని రెపరెపలాడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్రాంతి పండగ ఏ రోజు జరుపుకోవాలి .. క్లారిటీ ఇచ్చిన పండితులు

హైదరాబాద్ జనవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్): సంక్రాంతి పండగను ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పేరుతో పిలుస్తారు. తెలుగు రాష్ట్రాల్లో మాత్రం సంక్రాంతి అంటుంటారు. ఈ ఏడాది పండగ ఏ తేదీన జరుపుకోవాలనే అంశంపై కన్ఫ్యూజ్ నెలకొంది. ఎందుకంటే ఏట జనవరి 14వ తేదీన పండగ జరుపుకుంటారు. ఈ సారి క్యాలెండర్‌లో 15వ తేదీన వచ్చింది. దాంతో జనాలు అయోమయానికి గురవుతున్నారు. పండగ ఏ రోజు జరుపుకోవాలో పండితులు క్లారిటీ ఇచ్చారు

సంక్రాంతి పండగ

సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించిన రోజును మకర సంక్రాంతి అంటారు. సూర్య భగవానుడు తన కుమారుడు అయిన శనిదేవుని ఇంటికి వస్తాడని పురాణాల్లో ఉంది. దేశంలో కొన్ని చోట్ల సూర్యుడిని దేవుడిగా ఆరాధిస్తారు. ఒక్కోచోట ఒకలా సంక్రాంతిని పిలుచుకుంటారు. మహారాష్ట్రలో 'మకర సంక్రాంతి' అని, పశ్చిమ బెంగాల్‌లో 'పౌష్ పర్బన్' అని, తమిళనాడులో 'పొంగల్' అని, గుజరాత్‌లో 'ఉత్తరాయణ్' అని సంక్రాంతిని పిలుస్తారు. సంక్రాంతి పండగ సమయంలో కొత్త పంటలు ఇంటికి వస్తాయి. కొత్త అల్లుళ్ల రాకతో ఇళ్లు సందడిగా ఉంటాయి. కళ్లాపి చల్లి, గొబ్బెమ్మలు పెట్టి.. రంగు రంగుల హరివిళ్లులతో అందంగా అలంకరిస్తారు. పిల్ల, పెద్దలు అందరూ కలిసి ఉదయాన్నే స్నానం చేసి, కొత్త బట్టలు ధరిస్తారు. మరికొందరు నదుల్లో పుణ్యస్నానం చేస్తారు. ఇలా చేయడంతో పాపాలు తొలగి, జీవితంలో మంచి కలుగుతుందని విశ్వసిస్తారు. పిండి వంటలు వండుకొని, సందడిగా ఉంటారు. ఆ రోజున పతాంగులు ఎగరవేయడంలో పిల్లలు బిజీగా ఉంటారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే కోడి పందాలతో తీరిక లేకుండా గడుపుతారు. సంక్రాంతి పండగ అంటే అంతా కలిసి సందడిగా ఉంటుంది.

పండగ ఎప్పుడంటే..?

ఈ ఏడాది సంక్రాంతి 15వ తేదీన జరుపుకోవాలి. ఏటా సూర్యుడి స్థానాన్ని బట్టి సంక్రాంతి 14వ తేదీన వస్తోంది. ఈ సారి లీపు సంవత్సరం రావడంతో అది 15వ తేదీకి మారింది. దృక్ పంచాంగం ప్రకారం సంక్రాంతి పుణ్య కాల సమయం 15వ తేదీ ఉదయం 7.15 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5.46 గంటలకు ముగియనుంది. ఉదయం 7.15 గంటలకు మహా పుణ్య కాలం ప్రారంభమై ఉదయం 9 గంటలకు ముగియనుంది.

పూజ ఎప్పుడు చేయాలి..?

ప్రాంతాన్ని బట్టి పూజ సమయం మారుతోంది. సూర్యోదయం అయిన తర్వాత పూజలు చేస్తుంటారు. తెలుగు రాష్ట్రాల్లో ఉదయమే పూజ కార్యక్రమాలు ఉంటాయి. ఆ రోజు ఉదయం 7 గంటల నుంచి సమయం ఉండటంతో 8 గంటల నుంచి పూజలు చేసుకునే వీలు ఉంటుంది. ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో రోజంతా ఏదో ఒక సమయంలో పూజ కార్యక్రమాలు చేసుకుంటారు. మహారాష్ట్ర, గుజరాత్‌లో మాత్రం మద్యాహ్నం పూట గాలిపటాలు ఎగరవేస్తుంటారు.

పిండి వంటలు

సంక్రాంతి రోజున పిండి వంటలు చాలా చేస్తుంటారు. తెలంగాణలో సకినాలు ఫేమస్. ఆంధ్రాలో పిండి వంటలు స్పెషల్. నువ్వులు, బెల్లంతో మిఠాయి, కిచిడీ కూడా చేస్తుంటారు. తెలంగాణలో కొన్నిచోట్ల సంక్రాంతి రోజున కొందరు నాన్ వెజ్ వండుకుంటారు. ఇతర చోట్ల సంక్రాంతి తెల్లవారి కనుమ రోజున నాన్ వెజ్ స్పెషల్ వంటలు ఉంటాయి.

ఆ ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం కేంద్రంపై సీఎం ఒత్తిడి తేవాలి: ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, జనవరి 9: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం టెండర్లను రద్దు చేయాలనే ఆలోచనను పక్కనపెట్టి ఆ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయడంపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టు టెండర్లను రద్దుచేసి మళ్లీ టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, టెండర్లను రద్దుచేసి మళ్లీ పిలువడం ఎందుకో ప్రజలకు చెప్పాలన్నారు.

దీనిపై అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. డిజైన్ మార్చకపోయినా, ఆయకట్టు పెంచకపోయినా టెండర్లను ఎందుకు రద్దు చేస్తున్నారని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం కేంద్ర ప్రభుత్వంపై సీఎం ఒత్తిడి చేయాలని సూచించారు. ప్రధాని మోదీతో కేసీఆర్‌కు సత్సంబంధాలు లేకనే ప్రాజెక్టుకు జాతీయ హోదా రాలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని, ఇప్పుడు ఆయన ప్రధానితో సత్సంబంధాలు పెట్టుకొని జాతీయ హోదా సాధించాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సోదరుడు ఆల శశివర్ధన్ రెడ్డి ఇటీవల మరణించిన నేపథ్యంలో అన్నసాగర్ గ్రామంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. గతంలో రేవంత్ రెడ్డి కోర్టు కేసులతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేసినా.. తాగునీటి ప్రాజెక్టు కాబట్టి ఆపకుండా రిజర్వాయర్లను పూర్తిచేశామన్నారు.

ప్రాజెక్టుకు పూర్తిస్థాయి అనుమతులు పొందడంపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించాలని, తద్వారా జాతీయ హోదా వచ్చే అవకాశం ఉంటుందని కవిత సూచించారు. రీటెండర్లంటూ కాలయాపన చేస్తే మరో రెండు పంటలకు నీళ్లు ఆగిపోయే ప్రమాదం ఉందన్నారు. త్వరగా పనులు పూర్తిచేస్తే వచ్చే వర్షకాలంలో నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. కేసీఆర్ సీఎంగా ఉన్న పదేళ్లలో ఏపీ సర్కారు సంగమేశ్వరం వద్ద రాయలసీమ ప్రాజెక్టును నిర్మించే ధైర్యం చేయలేదని, అనుమతిలేని రాయలసీమ ప్రాజెక్టును కేసీఆర్ ఆపారని, రేవంత్ రెడ్డి కూడా ఆ ప్రాజెక్టును కొనసాగించకుండా చూడాలని కోరారు.

పక్కనే కృష్ణా నది ఉన్నా కూడా పంటలు పండక ఇక్కడి ప్రజలు వలస వెళ్లే పరిస్థితి ఉండేదని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాలమూరు పచ్చబడాల్సిందేనన్న సంకల్పంతో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పనిచేశారని కవిత చెప్పారు. కృష్ణా జలాలను శాశ్వతంగా పాలమూరుకు మళ్లించే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును బీఆర్ఎస్ హయాంలో 90 శాతం పూర్తి చేశారని గుర్తుచేశారు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు పరిస్థితి 'ఏనుగు ఎల్లింది.. తోక చిక్కింది' అన్నట్లుగా ఉందని చెప్పారు. 69 టీఎంసీల నీటిని ఎత్తిపోయాలన్న లక్ష్యంతో చేపట్టిన ప్రాజెక్టులో ఐదు రిజర్వాయర్లు ఉన్నాయని, కాలువల పనులు కూడా దాదాపు పూర్తయ్యాయని, నార్లాపూర్లో కేసీఆర్ ట్రయల్ రన్‌ను కూడా ప్రారంభించారని తెలిపారు.

మొత్తం ప్రాజెక్టులో కేవలం 10 శాతం పనులే మిగిలి ఉన్నాయని, అవి పూర్తి చేసుకుంటే మరో 10 లక్షల ఎకరాలకు సాగు నీళ్లు అందే ఆస్కారం ఉందని కవిత అభిప్రాయం వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, భీమా వంటి ప్రాజెక్టులను పూర్తిచేసి మంచి నీటి కొరత లేకుండా చేశామని, 11 లక్షల ఎకరాలకు సాగునీటి సదుపాయం కల్పించామని తెలిపారు. వివిధ కారణాల రీత్యా ఎన్నికల్లో అనుకున్న ఫలితాలు సాధించలేదన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు ఒక అడుగు వెనుకకుపడితే వంద అడుగులు ముందుకు లంకించేంత శక్తి ఉంటుందని, గుండె ధైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు.

తెలుగు రాష్ట్రాల్లోని 33 శాతం మంది పిల్లల్లో ఆ లోపం.. ఎన్ఐఎన్ అధ్యయనంలో సంచలన విషయాలు

హైదరాబాద్, జనవరి 9: హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 8 (నమస్తే తెలంగాణ): 'గర్భవతి బలహీనత, ఆమె గర్భస్థ శిశువు ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. పుట్టినప్పటి నుంచి ఐదేండ్ల వరకు ఎదుగుదల లోపించే అవకాశం ఉంది. గర్భిణి అధిక రక్తహీనతతో బాధపడుతుంటే పుట్టబోయే బిడ్డ బరువు నిర్దిష్ట ప్రమాణాల కంటే తక్కువగా ఉంటుంది' అని జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) తెలిపింది. తెలుగు రాష్ట్రాల్లో ఈ ప్రభావం 33 శాతం మేర ఉన్నట్టు తమ అధ్యయనంలో తేలిందని పేర్కొంది. మొత్తం 10,350 మంది చిన్నారుల బరువు, ఎత్తును పరిశీలించి ఈ నిర్ధారణకు వచ్చినట్టు తెలిపింది. బాలికలు, మహిళల్లో రక్తహీనత అత్యంత ప్రమాదకారిగా మారుతున్నది. ఎన్ఐఎన్ పరిశీలనలో 33 శాతం మంది వయస్సుకు తగినంత ఎత్తు, ఎత్తుకు తగ్గ బరువు లేరని తేలింది. ఈ సమస్య పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో పెరిగే పిల్లల్లోనూ ఉన్నట్టు వెల్లడైంది. పోషకాహార లోపం కారణంగా చిన్నారులు బరువు పెరగడం లేదని గుర్తించారు. శారీరక ఎదుగుదలకు అవసరమైన పోషకాలు అందకపోవడంతో వారిని ఊబకాయం కూడా వేధిస్తున్నట్టు పరిశోధకులు పేర్కొన్నారు. మెజార్టీ పిల్లల రక్తంలో ఐరన్ లోపం ఉందని తేల్చారు. దీనంతటికి కారణం వారు గర్భంలో సమయంలో వారి తల్లి రక్తహీనత కారణమని తేల్చారు.

పట్టణాల్లోనూ రక్తహీనత

పట్టణాలు, నగరాల్లో నివసించే చిన్నారుల్లోనూ రక్తహీనత పెరగడం ఆందోళన కలిగించే విషయమని ఎన్ఐఎన్ పరిశోధకులు పేర్కొన్నారు. తాము 10,350 మంది చిన్నారుల ఆరోగ్య స్థితిగతులను పరిశీలించగా.. పట్టణాల్లోనే 33.8 శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారని తెలిపారు.

రేపటి నుంచి కొత్తకొండ బ్రహ్మోత్సవాలు

భీమదేవరపల్లి, జనవరి 9 : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో భక్తుల కొంగుబంగారమైన వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. మకర సంక్రాంతిని పురస్కరించుకుని ఈ నెల 10వ తేదీన వీరభద్రుడి కల్యాణంతో ప్రారంభమయ్యే జాతర ఈనెల 18వ తేదీన స్వామివారి గ్రామపర్యటనతో ముగుస్తుంది.

ఇప్పటికే స్వామివారి కల్యాణమహోత్సవ వేదిక అందంగా ముస్తాబైంది. జాతరకు రాష్ట్రంలోని పలుజిల్లాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలనుంచి భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. కోరిన కోర్కెలు తీర్చాలని స్వామివారికి కోరమీసాలు సమర్పిస్తారు. జాతరలో భక్తుల సౌకర్యార్థం మౌలిక వసతుల కల్పన, తాగునీటిసదుపాయం, వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ఈవో కిషన్‌రావు తెలిపారు. అదేవిధంగా జాతరకు ఆర్టీసీ స్పెషల్ బస్సులు నడుస్తాయి. వరంగల్-1 డిపో నుంచేగాకుండా హుజూరాబాద్, హుస్నాబాద్ డిపోలనుంచి నుంచి నేరుగా కొత్తకొండకు స్పెషల్ బస్సులు నిరంతరం నడుస్తాయి.

బ్రహ్మోత్సవాల్లో జరిగే కార్యక్రమాలు..

ఈనెల 10న సాయంత్రం వీరభద్రస్వామివారి కల్యాణం, 14న భోగి పండుగ, 15సంక్రాంతి పర్వదినాన బండ్లు తిరుగుట, 16న నాగవెల్లి, పుష్పయాగం, 17న త్రిశూల స్నానం, 18 తెల్లవారుజామున అగ్నిగుండాలు, అదేరోజున సాయంత్రం స్వామివారి గ్రామపర్యటనతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

మోటరోలా నుంచి మరో బడ్జెట్ ఫ్రెండ్లీ 5జీ స్మార్ట్ ఫోన్.. ఇవీ స్పెషిఫికేషన్స్..!

హైదరాబాద్, జనవరి 9: ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మోటరోలా తన మోటో జీ34 5జీ ఫోన్ ను మంగళవారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. ఒక్టాకోర్ క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 695 ప్రాసెసర్, 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 2 మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా, 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వచ్చింది. ఈ ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ ధర రూ.10,999 పలుకుతుంది. 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.11,999లకు అందుబాటులో ఉంటుంది. ఈ నెల 17 నుంచి ఈ-కామర్స్ ప్లాట్ ఫామ్ ఫ్లిప్ కార్ట్, మోటరోలా అధికార వెబ్ సైట్, ప్రధాన రిటైల్ స్టోర్లలో లభిస్తుంది.

మోటో జీ 34 5జీ ఫోన్ రెండు స్టోరేజీ ఆప్షన్లలో అందుబాటులో ఉన్నది. 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ, 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్లలలో లభిస్తుంది. ఐస్ బ్లూ, చార్ కోల్ బ్లాక్, ఓషన్ గ్రీన్ కలర్ ఆప్షన్లలో వస్తున్నది. గ్రీన్ కలర్ వేరియంట్ బ్యాక్ ప్యానల్ వెగాన్ లెదర్ ఫినిష్ కలిగి ఉంటుంది.

ఫిక్స్ డ్ డిపాజిట్లపై ఆకర్షణీయమైన వడ్డీని అందించడానికి ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో బజాజ్ మార్కెట్స్ భాగస్వామ్యం

హైదరాబాద్, జనవరి 9: బజాజ్ ఫిన్‌సర్వ్ అనుబంధ సంస్థ బజాజ్ మార్కెట్స్, బ్యాంక్ ఫిక్స్ డ్ డిపాజిట్లను అందించడానికి ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. వీటిపై సీనియర్ సిటిజన్లు 8.25% వరకు వడ్డీ మరియు అదనంగా 0.50% వడ్డీని పొందగలుగుతారు. బజాజ్ మార్కెట్ల ద్వారా ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఫిక్స్ డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెట్టడంలో అనేక ఆకర్షణీయమైన విశిష్టతలు ఉన్నాయి. ఒక వ్యక్తి ?1,000 కంటే తక్కువ మొత్తాన్ని కూడా పెట్టుబడి పెట్టవచ్చు. దీని వలన ఇది విస్తృత శ్రేణి మదుపరులకు అందుబాటులో ఉంటుంది. అంతేకాకుండా, ఇది విశేషమైన సౌలభ్యాన్ని అందిస్తుంది, వ్యక్తులు మెచ్యూరిటీ సమయంలో లేదా త్రైమాసిక ప్రాతిపదికన చెల్లింపులను ఎంచుకోవడానికి ఇది వీలు కల్పిస్తుంది మరియు పొదుపు ఖాతాను తెరవాల్సిన అవసరం లేకుండానే ఎఫ్ డిలలో పెట్టుబడిని కూడా అనుమతిస్తుంది. వివిధ కాలవ్యవధుల ఎంపికల లభ్యత కస్ట మర్లు తమ పెట్టుబడులను నిర్దిష్ట ఆర్థిక లక్ష్యాలతో అనుగుణ్యం చేసుకునేందుకు వీలు కల్పిస్తుంది. సీనియర్ సిటిజన్లు అధిక వడ్డీ రేట్లను పొందవచ్చు. పన్ను-అవగాహన ఉన్న పెట్టుబడిదారులు ట్యాక్స్ సే వర్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల ప్రయోజనాన్ని పొందవచ్చు. బజాజ్ మార్కెట్‌లు కనీస డాక్యుమెంటేషన్‌తో వేగవంతమైన అప్లికేషన్‌ను అందించడం, తక్షణ ఆన్‌లైన్ బుకింగ్‌లను సులభతరం చేయడం మరియు సులభ మైన ప్లానింగ్ కోసం ఫిక్స్‌డ్ డిపాజిట్ కాలిక్యులేటర్‌ను అందించడం, వివిధ ఎఫ్ డి పథకాలను పోల్చడం ద్వారా ఈ ప్రక్రియను క్రమబద్ధీకరిస్తాయి. తమ సంపదను నిర్మించుకోవడానికి సురక్షితమైన, ఒత్తిడి లేని విధానం కోసం వెతుకుతున్న వారికి ఎఫ్ డిలలో పెట్టుబడి పెట్టడం ప్రయోజనకరంగా ఉండవచ్చు. ఈ ప్లాట్‌ఫామ్ ఇతర ప్రముఖ బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిల నుండి ఎఫ్‌డిలను అందిస్తుంది,

ఛలో విజయవాడ ..వేలాదిగా తరలివచ్చిన ఉపాధ్యాయులు .. ఎక్కడికక్కడ అరెస్టులు

అమరావతి, జనవరి 9: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యూటీఎఫ్ పిలుపునిచ్చిన 'ఛలో విజయవాడ' కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. నగరంలోని జింఖానా మైదానంలో నిరసనకు అనుమతి కోరగా.. పోలీసులు నిరాకరించారు. దీంతో విజయవాడ లెనిన్ సెంటర్‌కు యూటీఎఫ్ నాయకులు, వేలాదిగా ఉపాధ్యాయులు భారీగా చేరుకుని ఆందోళన చేపట్టారు.

రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో జీతాలు, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. దీంతో వారిని పోలీసులు అరెస్టు చేసి అక్కడి నుంచి తరలించారు. యూటీఎఫ్